Follow: @ANNTELUGU

01-01-2025

ANN తెలుగు

# మహా పత్రిక

బుధవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 31 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## ఎఎన్ఎన్‌కు శుభాకాంక్షలు

**మహా దుమ్మురేపాలి**

**క్యాలెండర్ ఆవిష్కరించి అభినందించిన మంత్రి సీతక్క**

హైదరాబాద్, మహా: తెలంగాణలో నిఖార్సయిన ఛానల్ గా గుర్తింపుపొందిన ఎఎన్ఎన్ 2025లో నూతన ప్రణాళికలతో ఉజ్వలంగా ఎదగాలని, ప్రజల సమస్యలను ఎలుగెత్తిచాటడంలో అగ్రభాగాన నిలిచి గొప్ప మీడియాసంస్థగా ఎదగాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆకాంక్షించారు. త్వరలో ప్రింట్ ఎడిషన్ తో ప్రారంభం కానున్న మహాపత్రిక దుమ్మురేపాలని, దమ్మున్నపత్రిక క్యాప్షన్ తో సామాన్యుల దమ్ముగా నిలవాలని అన్నారు. కంది శ్రీనివాసరెడ్డి ఎంతో ప్యాషన్ తో మీడియాసంస్థలు నడుపుతున్నారన్నారు. కార్యక్రమంలో కరీంనగర్ గ్రంథాలయ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ సత్తు మల్లయ్య, అమ్మన్యూస్ నెట్ వర్క్ ఛైర్మన్ కంది శ్రీనివాసరెడ్డి, సిఈవో కంది రామచంద్రారెడ్డి, బ్యూరో చీఫ్ గడ్డం క్రిష్ణమూర్తి పాల్గొన్నారు.

**టాప్ న్యూస్**

## 4న మంత్రివర్గ సమావేశం

- కొత్త రేషన్ కార్డులు, రైతుభరోసాలపై చర్చ
- రైతులకు కొత్త వరాలపై తుది నిర్ణయం
- కొత్త టూరిజం పాలసీపై చర్చించే అవకాశం



03

## చిత్ర పరిశ్రమను వివాదాల్లోకి లాగొద్దు

- కేటీఆర్ వ్యాఖ్యలపై దిల్ రాజు ఫైర్
- రాజకీయాల కోసం పరిశ్రమను వాడుకోవద్దని హితవు
- సీఎం సంకల్పాన్ని చిత్ర పరిశ్రమ స్వాగతించింది



03

## అప్పటి వరకు ఆగండి

- కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తీర్పు రిజర్వు
- హైకోర్టులో ముగిసిన వాదనలు
- పొండ్ల రూపంలో చెల్లింపులు జరిగాయి : ఏజీ
- ఎఫ్ఐఆర్‌లో కేటీఆర్‌ను చేర్చడం చెల్లదు : సిద్ధార్థ దవే



03



## లక్కీ రేవంత్

2025 సంవత్సరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 'లక్కీ'గా మారనున్నట్టు రాజకీయపరిశీలకులు భావిస్తున్నారు.రేవంత్ లక్కీ నెంబర్ 9. కొత్త సవంత్సరం 2025 అంకెలు కలిపినా 9 వస్తోందని చెబుతున్నారు. అయితే పలు సవాళ్లను ఆయన ఎదుర్కోవలసి ఉన్నది.ముఖ్యమంత్రి పదవి చేపట్టిన ఏడాది కాలం సునాయాసంగా గడిచిపోయింది.బిఆర్ఎస్,బీజేపీలను 'తొక్కుకుంటూ' పోరాటపటిమతో మడమ తిప్పని నైజంతో వెడుతున్నారు.ఇటు పరిపాలనను,అటు పార్టీ కార్యకలాపాలను బ్యాలెన్సు చేసుకుంటూ, సహచర మంత్రులను సమన్వయం చేసుకొని వెడుతూ,పరస్పరం పొరపొచ్చాలు రాకుండా ఆచితూచి వ్యహరిస్తుండడం సీఎం సక్సెస్ ఫార్ములా.

ప్రత్యేక కథనం 4లో

# హ్యాపీ న్యూ ఇయర్


## 2025కు గ్రాండ్ వెల్కమ్

**జోరుగా సాంస్కృతిక కార్యక్రమాలు..**

**పిల్లలు, పెద్దలు, యువత కేరింతలు**


**కిటకిటలాడిన స్వీట్ షాపులు.. బేకరీలు**

**రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణం**




*హైదరాబాద్, మహా: ఉత్సాహం ఉరకలేసింది. ఆనందం అర్ణవమైంది. నయా సాల్ జోష్ హోరెత్తింది. డీజేలు.. ఆటాపాటలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. 2024కి బై బై.. 2025కు గ్రాండ్‌గా వెల్కమ్ చెప్పారు. న్యూ ఇయర్ వేడుకలకు రంగురంగుల విద్యుద్దీపాలతో ముస్తాబైన వేదికలు, పర్యాటక ప్రాంతాలు జిగేల్మంటూ మెరిశాయి. నగర శివార ప్రాంతాల్లో సైతం న్యూ ఇయర్ సందడి కనిపించింది. రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. బార్లు, క్లబ్బులు, షాపింగ్ మాల్స్, స్టార్ హోటళ్లు, రిసార్ట్స్ వినోదాత్మక ఈవెంట్లు అలరించాయి. మంగళవారం అర్ధరాత్రి 12 గంటలు దాటగానే హ్యాపీ న్యూ ఇయర్ అంటూ యువత రోడ్లమీదికొచ్చి ఉత్సాహంగా గడిపారు. కేక్ లు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.*

వివరాలు 3లో










నూతన సంవత్సర
శుభాకాంక్షలు
2025
తెలంగాణ రాష్ట్ర ప్రజలకు,
కాంగ్రెస్ పార్టీ నాయకులకు,
ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు
మరియు అభిమానులకు
నూతన సంవత్సర
శుభాకాంక్షలు
మీ
కంది శ్రీనివాస రెడ్డి
ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్

# హ్యాపీ న్యూ ఇయర్

## 2025కు గ్రాండ్ వెల్కమ్.. జోరుగా సాంస్కృతిక కార్యక్రమాలు

**పిల్లలు, పెద్దలు, యువత కేరింతలు.. కిటకిటలాడిన స్వీట్‌షాపులు.. బేకరీలు రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణం**



**హైదరాబాద్, మహా:** ఉత్సాహం ఉరకలేసింది. ఆనందం అర్ణవమైంది. నయా సాల్ జోష్ హోరెత్తింది. డీజేలు.. ఆటాపాటలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. 2024కి బై బై.. 2025కు గ్రాండ్‌గా వెల్కమ్ చెప్పారు. న్యూ ఇయర్ వేడుకలకు రంగురంగుల విద్యుద్దీపాలతో ముస్తాబైన వేదికలు, పర్యాటక ప్రాంతాలు జిగేల్మంటూ మెరిశాయి. నగర శివార ప్రాంతాల్లో సైతం న్యూ ఇయర్ సందడి కనిపించింది. రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. బార్లు, క్లబ్బులు, షాపింగ్ మాల్స్, స్టార్ హోటళ్లు, రిసార్ట్స్ వినోదాత్మక ఈవెంట్లు అలరించాయి. మంగళవారం అర్ధరాత్రి 12 గంటలు దాటగానే హ్యాపీ న్యూ ఇయర్ అంటూ యువత రోడ్లమీదికొచ్చి ఉత్సాహంగా గడిపారు. కేక్ లు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. నగరంలో ఎటుచూసినా నూతన సంవత్సర వేడుకల సంరంభమే కనిపించింది. మిరుమిట్లుగొలిపే విద్యుత్ కాంతులు.. సంగీతపు హోరు.. నోరూరించే విందు భోజనాలకు పలు హోటళ్లు, రెస్టారెంట్లు వేదికలయ్యాయి. పిల్లలు, పెద్దలు, యువత సాంస్కృతిక ప్రదర్శనలతో అపార్టుమెంట్లలోనూ సందడి నెలకొంది. కేక్‌లు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. గ్రేటర్ పరిధిలో సాధారణంగా రోజుకు 10 లక్షల కిలోల చికెన్ అమ్మకాలు జరుగుతుంటాయి. న్యూ ఇయర్ కావడంతో దాదాపు 50 నుంచి 60 లక్షల కిలోల చికెన్ విక్రయాలు జరిగినట్లు హోల్‌సేల్ వ్యాపారులు చెబుతుండటం గమనార్హం.

### యువత సందడి..

యువత హడావుడికి అంతే లేకుండాపోయింది. కొత్త సంవత్సరం వేడుకలకు ముందుగానే ఏర్పాట్లు పూర్తి చేసుకున్న యువతీ, యువకులు సరిగ్గా రాత్రి 12 గంటలు కాగానే పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. యువకులు బృందాలుగా ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ సందడి చేశారు. యువతీ, యువకులు ఎవరికి వారు తమ స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యులను ఆహ్వానించి ఎంతో ఉత్సాహంగా సంబరాల్లో మునిగితేలారు. నగరంలోని ప్రముఖ హోటళ్లు కొత్త సంవత్సరం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశాయి. స్వీట్ షాపులు, బేకరీలు, పూల బొకేల దుకాణాలు వినియోగదారులతో కిటకిటలాడాయి.

# 4న మంత్రివర్గ సమావేశం

## కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసాలపై చర్చ

## రైతులకు కొత్త వరాలపై తుది నిర్ణయం

## కొత్త టూరిజం పాలసీపై చర్చించే అవకాశం



**హైదరాబాద్, మహా :** మంత్రివర్గ శమావేశం ఈ నెల 4 న జరుగనుంది. సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగనున్న కేబినెట్ భేటీలో రైతు భరోసా, భూమి లేని పేదలకు నగదు బదిలీపై చర్చించనున్నట్లు సమాచారం. రైతు భరోసాకు అర్హతలు, కొత్త విధివిధానాలతో పాటు భూమి లేని పేదలను గుర్తించడం తదితర అంశాలపై నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. డిసెంబరు 30నే మంత్రివర్గ సమావేశం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినప్పటికీ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి కారణంగా కేబినెట్ భేటీ వాయిదా పడింది. తెలంగాణ శాసన సభ ఆయన మృతి పట్ల వారి కుటుంబానికి సంతాపం తెలిపిన విషయం తెలిసిందే.

కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీకరణపై ఈ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు సబ్సిడీ ధరలతో ఇసుక, సిమెంట్, స్టీలు తదితర ముడి సరుకులు సరఫరా చేయాలన్న ప్రతిపాదనపై కేబినెట్ చర్చకు రానున్నట్లు సమాచారం. విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికలపై చర్చించే అవకాశం ఉంది. వీటితో పాటు కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. యాదగిరిగుట్ట దేవాలయానికి టీటీడీ తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై మంత్రిమండలి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట ఆలయానికి 20 మందితో పాలక మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నూతన టూరిజం పాలసీపై కేబినెట్ ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. కొత్త టూరిజం పాలసీపై ఇటీవల శీతాకాలం సమావేశాల్లో అసెంబ్లీలోనూ చర్చించారు. భూమి లేని పేదలకు రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. దీనిని డిసెంబరు నెలలోనే అమలు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించినప్పటికీ అది అమలు కాలేదు. వీటితో పాటు ఎస్సీ వర్గీకరణ, స్థానిక సంస్థల ఎన్నికల లాంటి ప్రధాన అంశాలు చర్చకు రానున్నట్లు సమాచారం. మొత్తంగా ఈ కేబినెట్ భేటీలో రైతులకు సంబంధించిన కీలక విషయాలపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. రైతు బంధు, కౌలు రైతులకు రైతు బంధును వర్తింప చేసే అంశ(పై కేబినెట్ తుది నిర్ణయం వెల్లడించనుంది.

# అప్పటి వరకు ఆగండి

## కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తీర్పు రిజర్వు.. హైకోర్టులో ముగిసిన వాదనలు



**హైదరాబాద్, మహా :** ఫార్ములా ఈ రేసు వ్యవహారంపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వు చేసింది. మంగళవారం ఈ పిటిషన్‌పై వాదనల అనంతరం తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ధర్మాసనం ప్రకటించింది. అప్పటివరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది. కేటీఆర్ పిటిషన్‌పై ఇప్పటికే ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. అందులో కేసుకు సంబంధించి పలు అంశాలు పేర్కొన్న ఏసీబీ, నిబంధనలకు విరుద్ధంగా డబ్బు చెల్లించారని కోర్టుకు తెలిపింది. అవినీతి నిరోధక చట్టం, నేరపూరిత కుట్ర సెక్షన్లు పెట్టినట్లు పేర్కొంది. ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకు కేటీఆర్‌పై కేసు నమోదు చేశామని ఏసీబీ తెలిపింది. ఫార్ములాఈ ఆపరేషన్స్ సంస్థను ఎఫ్ఐఆర్‌లో చేర్చారా అని అడిగిన హైకోర్టు, ఇందులో ఎవరెవరి మధ్య ఒప్పందం జరిగిందని ప్రశ్నించింది.

విదేశీ సంస్థకు పౌండ్ల రూపంలో రూ.46 కోట్లను చెల్లించారని, ఇందులో ఆర్బీఐ నిబంధనలను పాటించలేదని ఏసీబీ ఆరోపించింది. హెచ్ఎండీఏ నుంచి రూ. 10 కోట్లకు మించి చెల్లిస్తే ఆర్థికశాఖ అనుమతి ఉండాలన్న ఏసీబీ, ఎవరి అనుమతి లేకుండానే రూ. 54 కోట్లు చెల్లించారని కౌంటర్‌లో పేర్కొంది. కేటీఆర్ తరపున సుప్రీంకోర్టు సీనియర్ లాయర్ సిద్ధార్థ్ దవే వాదనలు వినిపించారు. ఏసీబీ అధికారులు నమోదు చేసిన సెక్షన్లు ఎఫ్ఐఆర్‌కు వర్తించవని వాదించారు. ఫార్ములాఈ కార్ల రేసు నిర్వహణ ఒప్పందంపై పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సంతకం చేశారని తెలిపారు. ఆ శాఖకు మంత్రిగా ఉన్న కేటీఆర్‌ను ఎఫ్ఐఆర్‌లో నిందితుడిగా చేర్చడం తగదని వాదించారు.

**ఇప్పటివరకు ఎవరిని అరెస్టు చేయలేదు**

కేటీఆర్ ఎక్కడా లబ్ధి పొందలేదని వాదించిన సీనియర్ లాయర్ సిద్ధార్థ్ దవే, అవినీతి జరిగినట్లు ఎక్కడా ఆధారాలు చూపించలేదని తెలిపారు. ఈ మేరకు ఎఫ్ఐఆర్ కొట్టివేయాలని కోరారు. భోజన విరామం తర్వాత ఏజీ, గతంలో జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఉన్న దానకిషోర్ లాయర్ కోర్టుకు వాదనలు వినిపించారు. ఏసీబీ తరపున వాదనలు వినిపించిన ఏజీ ఎ.సుదర్శన్‌రెడ్డి, ఈకార్ల రేసింగ్ సీజన్10 ఒప్పందానికి ముందే చెల్లింపులు చేశారని తెలిపారు. రూ.46 కోట్లను బ్రిటన్ పౌండ్లు రూపంలో చెల్లించారని వివరించారు. ఈ క్రమంలో దర్యాప్తు ఏ దశలో ఉందని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ప్రశ్నించింది. ఫిర్యాదుదారు దానకిషోర్ వాంగ్మూలం సేకరించినట్లు ఏజీ తెలిపారు.

నిందితులు ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా ?, ఈ కేసులో నిందితులుగా ఉన్న అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి పిటిషన్లు దాఖలు చేశారా అని హైకోర్టు ప్రశ్నించింది. నిందితులు పిటిషన్లు దాఖలు చేయలేదని చెప్పిన అడ్వకేట్ జనరల్, కేసులో ఇప్పటి వరకు ఎవరిని అరెస్టు చేయలేదని కోర్టుకు తెలిపారు. కేసు దర్యాప్తు ప్రాథమిక దశలోనే ఉందని, అన్ని ఆధారాలు బయట పడతాయని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని వివరించారు.

### తీర్పు ఇచ్చేవరకు కేటీఆర్‌ను అరెస్టు చేయద్దు

దానకిశోర్ తరఫున సీనియర్ న్యాయవాది మోహన్‌రెడ్డి హైకోర్టుకు వాదనలు వినిపించారు. మంత్రి పర్యవేక్షణలోనే పురపాలకశాఖ అధికారులు విధులు నిర్వహిస్తారని, రేసింగ్‌కు చెల్లింపుల దస్త్రాన్ని అప్పటి మంత్రి కేటీఆర్ ఆమోదించారని న్యాయవాది కోర్టుకు తెలిపారు. రేసింగ్ అంశంలో అన్నిరకాలుగా నిబంధనలు ఉల్లంఘించారని వివరించారు. ఈ నేపథ్యంలో ఇరువురి వాదనలు విన్న హైకోర్టు కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తీర్పును రిజర్వు చేసింది. తీర్పు ఇచ్చేవరకు కేటీఆర్‌ను అరెస్టు చేయవద్దంటూ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది.



# చిత్ర పరిశ్రమను వివాదాల్లోకి లాగొద్దు

## కేటీఆర్ వ్యాఖ్యలపై దిల్ రాజు ఫైర్

**హైదరాబాద్, మహా :** సీఎం రేవంత్ రెడ్డితో తెలుగు సినీ పరిశ్రమ జరిపిన సమావేశంపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యల పట్ల ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సీఎంతో సమావేశంలో సెటిల్మెంట్ చేసుకున్నారంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు బాధ కలిగించాయన్నారు. బాధ్యత కలిగిన రాజకీయ నాయకుడు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని అనుకోలేదన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమను అనవసర వివాదాల్లోకి లాగొద్దని హితవు పలికిన దిల్ రాజు, పరిశ్రమకు లేనిపోని రాజకీయాలు ఆపాదించొద్దని విజ్ఞప్తి చేశారు. అలాగే రాజకీయ దాడి, ప్రతిదాడులకు సినీ పరిశ్రమను వాడుకోవద్దని ఘాటుగా వ్యాఖ్యానించారు. లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తున్న చిత్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వాల సహకారం అవసరం ఉండాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో జరిగిన సమావేశం ఒకరిద్దరితో చాటుగా జరిగిన వ్యవహారం కాదన్న దిల్ రాజు, పరిశ్రమ బాగోగులపై స్నేహపూర్వకంగా సమావేశం జరిగినట్లు వెల్లడించారు. ఎలాంటి దాపరికాలు లేకుండా జరిగిన సమావేశం పట్ల చిత్ర పరిశ్రమ సంతృప్తిగా ఉందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో సినీ పరిశ్రమ భాగస్వామ్యాన్ని ప్రభుత్వం గుర్తించినట్లు పేర్కొన్నారు. సామాజిక సంక్షేమానికి బాధ్యతగా పరిశ్రమగా సహకారాన్ని సీఎం కోరారని తెలిపారు. హైదరాబాద్‌ను గ్లోబల్ ఎంటర్‌టైన్మెంట్ హబ్‌గా తీర్చిదిద్దాలనేది సీఎం రేవంత్‌రెడ్డి సంకల్పమని, ఆ సంకల్పాన్ని పరిశ్రమ ప్రతినిధులుగా తామంతా స్వాగతిస్తున్నట్లు ఎఫ్‌డీసీ ఛైర్మన్ హోదాలో దిల్ రాజు వెల్లడించారు. సినీ పరిశ్రమకు రాజకీయాలతో సంబంధం లేదని, కేవలం ఎంటర్ టైన్ మెంట్ కోసమే ముఖ్యమని పేర్కొన్నారు. గతంలోనూ సినీ పరిశ్రమలోని కొంత మంది రాజకీయాలలోకి వచ్చారని, రాజకీయాలలోకి రావడం వారి వ్యక్తిగతమే కానీ పరిశ్రమతో ఏ మాత్రం సంబంధం లేదన్నారు. తాజాగా సీఎంతో జరిగిన భేటీలో ప్రస్తుత పరిశ్రమ తీరుతెన్నులతో పాటు పరిశ్రమ బాధ్యత తదితర అంశాలపై చర్చించడం జరిగిందన్నారు.

### సినిమా వాళ్లతో సీఎం సెటిల్మెంట్ అని కేటీఆర్ ఆరోపణ

ఈ నెల 26న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సుమారు 50 మందికి పైగా సినీ ప్రముఖులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా చిత్ర పరిశ్రమ అభివృద్ధి, సమస్యల పరిష్కారంపై చర్చించారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రంగా ఈ సమావేశం జరగగా సీఎం రేవంత్ సినీ ప్రముఖులకు పలు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం మాజీమంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్‌తో సినీ ప్రముఖుల భేటీపై వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే, ప్రచారం కోసమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సినిమా వాళ్ల గురించి అలా మాట్లాడారని పేర్కొన్నారు. అటెన్షన్, డైవర్షన్ కోసమే సీఎం రేవంత్ పాకులాడారని అన్నారు. సినిమా వాళ్లతో సెటిల్మెంట్ చేసుకొని ఇప్పుడు రేవంత్‌రెడ్డి మాట్లాడట్లేదని ఆరోపించారు.




# సంపన్న సీఎం చంద్రబాబు

## తర్వాతి స్థానంలో అరుణాచల్ ప్రదేశ్ సీఎం పేమా ఖండూ


## మూడవ స్థానంలో కర్నాటక సీఎం సిద్దరామయ్య

## మమత బెనర్జీ ఆస్తి కేవలం రూ. 15 లక్షలు

## సంపన్న సీఎంల జాబితాలో సీఎం రేవంత్ ది 7 వ స్థానం

## రేవంత్ ఆస్తుల విలువ రూ. 30.04 కోట్లు

## ఏడీఆర్ నివేదికలో ఇంట్రెస్టింగ్ విషయాలు



**మహా :** దేశంలో సంపన్నులైన ముఖ్యమంత్రుల జాబితాను ఏడీఆర్ (అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్) రీఫార్మ్స్ సంస్థ తన నివేదిక ద్వారా వెల్లడించింది. ఈ నివేదికలో ఇంట్రెస్టింగ్ విషయాలు వెలుగు చూశాయి. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలోనే సంపన్న ముఖ్యమంత్రిగా మొదటి స్థానంలో నిలిచారు. వెస్ట్ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఈ నివేదికలో ఆఖరి స్థానంలో నిలిచారు. ఏడీఆర్ నివేదిక ప్రకారం.. తొలి స్థానంలో నిలిచిన చంద్రబాబు నాయుడు మొత్తం ఆస్తి విలువ రూ. 931 కోట్లు. చంద్రబాబుకు రూ. 10 కోట్ల అప్పు ఉన్నట్లు వెల్లడించారు. చివరి స్థానంలో నిలిచిన పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆస్తులు రూ.15 లక్షలు మాత్రమే అని నివేదిక పేర్కొంది.

ఇక సంపన్నులైన ముఖ్యమంత్రుల జాబితాలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఏడో స్థానంలో నిలిచారు. ఏడీఆర్ నివేదిక ప్రకారం రేవంత్ ఆస్తుల విలువ రూ.30.04 కోట్లుగా తెలిసింది. అదే సమయంలో రేవంత్ రెడ్డికి 1.3 కోట్లు అప్పులు కూడా ఉన్నట్లు నివేదికలో పేర్కొన్నారు. ఇక పలువురు సీఎంలపై క్రిమినల్ కేసులు ఉండగా అందులో సీఎం రేవంత్ రెడ్డి టాప్‌లో ఉన్నారు. రేవంత్ రెడ్డిపై హయ్యెస్ట్‌గా 89 కేసులు ఉండగా.. అందులో 72 కేసులు సీరియస్ అఫెన్సెస్ కింద ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఏపీ సీఎం చంద్రబాబు, కర్ణాటక సీఎం సిద్ధ రామయ్యపై కూడా క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఆస్తుల్లో చంద్రబాబు తర్వాత అరుణాచల్ ప్రదేశం సీఎం పేమా ఖాండు రెండో స్థానంలో నిలిచారు. ఖాండు ఆస్తి విలువ రూ. 330 కోట్లు. ఆ తర్వాత స్థానంలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య రూ.51 కోట్లతో మూడో స్థానంలో నిలిచారు. ఆస్తులు తక్కువగా ఉన్న సీఎంలో చివరి స్థానంలో మమతా బెనర్జీ నిలవగా చివరి నుంచి రెండో స్థానంలో జమ్మూ సీఎం ఓమర్ అబ్దుల్లా నిలిచారు. ఆయన ఆస్తులు కేవలం రూ. 50 లక్షలు మాత్రమే. చివరి నుంచి మూడో స్థానంలో కేరళ సీఎం పినరయి విజయన్ నిలిచారు. ఆయన ఆస్తి రూ.1.19 కోట్లగా ఏడీఆర్ నివేదిక వెల్లడించింది. కాగా, గత ఏడీఆర్ నివేదిక ప్రకారం దేశంలోనే సంపన్న ముఖ్యమంత్రుల్లో అప్పటి ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి నిలిచారు. ఆయన ఆస్తి రూ.500 కోట్లకు పైగా ఉన్నట్లు వెల్లడించారు. తాజాగా రిపోర్టులోనూ ఏపీ ముఖ్యమంత్రే తొలిస్థానంలో నిలిచారు. అయితే పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ రూ. 15 లక్షలే ఉండటం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.



మహా పత్రిక

WWW.MAHAADAILY.COM | సంపాదకీయం | EDITORIAL | బుధవారం, హైదరాబాద్ | 01-01-2025

ANN తెలుగు

EDITORIAL ఎడిటోరియల్

# లక్కీ రేవంత్

## రెండు వేల ఇరవై ఐదు !

## 2+0+2+5 = 2025

2025 సంవత్సరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 'లక్కీ' గా మారనున్నట్టు రాజకీయపరిశీలకులు భావిస్తున్నారు.రేవంత్ లక్కీ నెంబర్ 9. కొత్త సవంత్సరం 2025 అంకెలు కలిపినా 9 వస్తోందని చెబుతున్నారు.అయితే పలు సవాళ్లను ఆయన ఎదుర్కోవలసి ఉన్నది.ముఖ్యమంత్రి పదవి చేపట్టిన ఏడాది కాలం సునాయాసంగా గడిచిపోయింది.బిఆర్ఎస్,బీజేపీల ను 'తొక్కుకుంటూ' పోరాటపటిమతో మడమ తిప్పని నైజంతో వెడుతున్నారు.ఇటు పరిపాలనను,అటు పార్టీ కార్యకలాపాలను బ్యాలెన్సు చేసుకుంటూ, సహచర మంత్రులను సమన్వయం చేసుకొని వెడుతూ,పరస్పరం పొరపొచ్చాలు రాకుండా ఆచితూచి వ్యహరిస్తుండడం సీఎం సక్సెస్ ఫార్ములా.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి 'ఫామ్'లో ఉన్నారు.ఆయన ప్రతి బంతికీ సిక్సర్ కొడుతున్నారు.అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ కేసులు, ,విచారణలు,కమిషన్ల మధ్య నలిగిపోతోంది. ఫార్ములా ఈ,కాళేశ్వరం,విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాలు,మిషన్ భగీరథ,ధరణి పేరిట భూబాగోతాలు వంటి అనేక ఉదంతాలతో కేసీఆర్ కుటుంబం ఉక్కిరిబిక్కిరి అవుతోంది.బలహీనపడుతోంది.అధికార కాంగ్రెస్ పార్టీలో అలకలు,అసమ్మతి,కలహాలు లేకపోవడం బిఆర్ఎస్ ను కలచివేస్తోంది. ఇంకో వైపు 2023 ముందు వరకు బిఆర్ఎస్ కు తామే ప్రత్యమ్నాయ మని విర్రవీగిన బీజేపీ పుంజుకోలేకపోతోంది.

కాగా 2025 సంవత్సరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 'లక్కీ' గా మారనున్నట్టు రాజకీయపరిశీలకులు భావిస్తున్నారు.రేవంత్ లక్కీ నెంబర్ 9. కొత్త సవంత్సరం 2025 అంకెలు కలిపినా 9 వస్తోందని చెబుతున్నారు.అయితే పలు సవాళ్లను ఆయన ఎదుర్కోవలసి ఉన్నది. ముఖ్యమంత్రి పదవి చేపట్టిన ఏడాది కాలం సునాయాసంగా గడిచిపోయింది.బిఆర్ఎస్,బీజేపీలను 'తొక్కుకుంటూ' పోరాటపటిమతో మడమ తిప్పని నైజంతో వెడుతున్నారు.ఇటు పరిపాలనను,అటు పార్టీ కార్యకలాపాలను బ్యాలెన్సు చేసుకుంటూ, సహచర మంత్రులను సమన్వయం చేసుకొని వెడుతూ,పరస్పరం పొరపొచ్చాలు రాకుండా ఆచితూచి వ్యహరిస్తుండడం సీఎం సక్సెస్ ఫార్ములా.

ముఖ్యంగా ఒంటెత్తు పోకడలకు పోకుండా,సహచర మంత్రులను కలుపుకొని పోవడం వల్ల పాలనాదక్షునిగా పేరు సంపాదించుకోవడానికి వీలవుతోంది.కాంగ్రెస్ పార్టీలో అపరిమితమైన ప్రజాస్వామ్యం ఉంటుంది.ముఖ్యమంత్రిపై అసమ్మతి రాగాలు కానీ, వ్యతిరేకత కానీ గడచిన సంవత్సరంలో కనిపించలేదు.అలాగని అందరూ రేవంత్ రెడ్డి పట్ల సంతృప్తికరంగా ఉన్నట్టు నిర్ధారణకు రాలేం.కానీ ప్రధాన ప్రతిపక్షం కార్యకలాపాలను చీల్చి చెండాడం,ఢిల్లీ హైకమాండ్ తో సుహృద్భావ వాతావరణంలో కలిసి పనిచేయడం తమకు సాధ్యం కాదన్న వాస్తవాన్ని గ్రహించి కొందరు అసంతృప్త జీవులు మిన్నకుండిపోయారని విశ్లేషణలున్నవి.

> బీజేపీకి బీ-టీమ్ అనే విమర్శలు బిఆర్ఎస్ చుట్టూ ముసురుకొని ఉన్నవి. ఆ విమర్శలు అంత త్వరగా తొలగిపోయేలా లేవు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు నుంచే ఈ విమర్శలు ఊపందుకున్నవి. గొప్ప రాజకీయ వ్యూహకర్త,యోధునిగా గుర్తింపు తెచ్చుకున్న కేసీఆర్ ఇలాంటి విమర్శల్లో చిక్కుకోవడం ఆశ్చర్యమే.బీఆర్ఎస్ పార్టీ భారతీయ జనతా పార్టీకి బీ టీమ్‌గా మారిపోయిందని,కూతురు కల్వకుంట్ల కవిత ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్టు కాకుండా ఉండేందుకు ఆయన బీజేపీతో లాలూచీ పడ్డారని ఆయన ప్రత్యర్థుల నుంచి అప్పట్లో విమర్శలు బలంగా వచ్చాయి.

2023 డిసెంబర్ మొదటి వారం నుంచి తెలంగాణలో లెక్కలు మారిపోయాయి. రాజకీయ బలాబలాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తున్నది.కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ఆశించినంత స్పందన లేదు. ప్రజల్లో కేసీఆర్ పార్టీ పట్ల పలు కారణాల వల్ల సానుభూతి రావడం లేదు. ఇందుక్కారణం కేసీఆర్ హయాంలో జరిగిన పెక్కు కుంభకోణాలు ఒక్కొక్కటిగా వెలుగు చూడడం,కేసీఆర్ కుటుంబం 'దోపిడీ' తతంగంపై రేవంత్ విచారణ కమిషన్లు నియమించడమే.సామాన్య ప్రజల్లో కేసీఆర్ పట్ల,ఆయన కుటుంబ సభ్యుల పట్ల ఎట్టి పరిస్థితుల్లోనూ సానుకూలత ఏర్పడకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెమ్మదిగా అడుగులు వేస్తున్నారు.

బీజేపీకి బీటీమ్ అనే విమర్శలు బిఆర్ఎస్ చుట్టూ ముసురుకొని ఉన్నవి. ఆ విమర్శలు అంత త్వరగా తొలగిపోయేలా లేవు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు నుంచే ఈ విమర్శలు ఊపందుకున్నవి. గొప్ప రాజకీయ వ్యూహకర్త,యోధునిగా గుర్తింపు తెచ్చుకున్న కేసీఆర్ ఇలాంటి విమర్శల్లో చిక్కుకోవడం ఆశ్చర్యమే.బీఆర్ఎస్ పార్టీ భారతీయ జనతా పార్టీకి బీ టీమ్‌గా మారిపోయిందని,కూతురు కల్వకుంట్ల కవిత ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్టు కాకుండా ఉండేందుకు ఆయన బీజేపీతో లాలూచీ పడ్డారని ఆయన ప్రత్యర్థుల నుంచి అప్పట్లో విమర్శలు బలంగా వచ్చాయి.

''బీజేపీతో కేసీఆర్ డీల్ చేసుకోవడమనేది పెద్ద విశేషమేమీ కాదు.ఎందుకంటే,ఆయన కోరుకుంటున్నది కాంగ్రెస్ ముక్త్ తెలంగాణ.బీజేపీ కోరుకుంటున్నది కాంగ్రెస్ ముక్త్ భారత్.ఈ ధ్యేయం ఇద్దరిని దగ్గరికి చేర్చవచ్చు'' అని ఒక పత్రికా రచయిత అప్పట్లో అన్నారు.లోక్‌సభ,రాజ్యసభలలో మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొన్ని సందర్భాలలో నినాదాలు చేసినా మొదటి నుంచి కేసీఆర్ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వంతో స్నేహంగానే ఉంటున్నారన్న అపవాదు ఉన్నది. కేసీఆర్ ప్రభుత్వం తొలి టర్మ్ లో, ఒక దశలో టీఆర్ఎస్ ఎన్‌డీఏ ప్రభుత్వంలో చేరిపోతుందని ,లోక్‌సభ సభ్యురాలిగా ఉన్న కేసీఆర్ కూతురు కవిత మంత్రి అవుతారని కూడా వార్తాకథనాలు వచ్చాయి. వ్యూహాలు,ఎత్తుగడల్లో కేసీఆర్ దిట్ట అన్న సంగతి అందరికీ తెలిసిందే. ఎవరినయినా మాటలతో వశపర్చుకుని,గతం మర్చిపోయేలా చేసి, తను చెప్పేదే మెదడులో రికార్డు అయ్యేలా చేయగల వ్యక్తి కేసీఆర్. మోదీని ఢిల్లీ నుంచి తరిమేయడం కోసం టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ గా మార్చినట్టు కేసీఆర్ అప్పట్లో ప్రకటించారు. మోడీతో 'టరమ్స్' దెబ్బతిన్న అనంతరం ఇక 'మోదీ పని అయిపోయిందన్నంత'గారడీ చేశారు.

మోదీకంటే మన్మోహన్ సింగే నయమన్నారు. ఎన్డీయే కంటే యూపీఏనే బెటరన్నారు.కేంద్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమేం చేయనున్నదో కూడా కేసీఆర్ తన అపార జ్ఞానాన్ని జనానికి ఉచితంగా పంపిణీ చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ కు బీజేపీ ప్రధాన ప్రత్యర్థి అనే ఇమేజ్ కొంతకాలం సాగింది. ఉప ఎన్నికల్లో గెలిచి ఆ వాతావరణాన్ని బీజేపీ సృష్టించుకోగలిగింది. మూడో స్థానానికి కాంగ్రెస్ వెళ్లిపోయిందన్న అభిప్రాయానికి ఆ రెండు పార్టీలు వచ్చాయి. ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ ఘటన సమయంలో హఠాత్తుగా బీజేపీ,బీఆర్ఎస్‌ల మధ్య పరస్పరం తిట్ల దాడి తగ్గిపోవడం ఒక పరిణామం. కానీ కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుతో తెలంగాణ కాంగ్రెస్‌లో ఉత్సాహం పొంగడంతో అప్పటికే చాలా డీలా పడిపోయిన కాంగ్రెస్ శ్రేణుల్లో కదలిక వచ్చింది.

> 'బీజేపీతో కేసీఆర్ డీల్ చేసుకోవడమనేది పెద్ద విశేషమేమీ కాదు. ఎందుకంటే,ఆయన కోరుకుంటున్నది కాంగ్రెస్ ముక్త్ తెలంగాణ. బీజేపీ కోరుకుంటున్నది కాంగ్రెస్ ముక్త్ భారత్.ఈ ధ్యేయం ఇద్దరిని దగ్గరికి చేర్చవచ్చు" అని ఒక పత్రికా రచయిత అప్పట్లో అన్నారు.లోక్‌సభ,రాజ్యసభ లలో మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొన్ని సందర్భాలలో నినాదాలు చేసినా మొదటి నుంచి కేసీఆర్ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వంతో స్నేహంగానే ఉంటున్నారన్న అపవాదు ఉన్నది.

పీసీసీ అధ్యక్షునిగా రేవంత్ రెడ్డి దూకుడుతో బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు ఉక్కిరిబిక్కిరయిపోయాయి. ఖమ్మం సభలో రాహుల్ గాంధీ తన ఉపన్యాసమంతా బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి 'బీ టీమ్' అనే ప్రచారానికి ఎక్కువ సమయం కేటాయించారు.'కేంద్రంలో మోదీని దించేసే ఉద్దేశమే ఉంటే మహారాష్ట్రలో బీజేపీకి సహకరించేలా ఎందుకు పనిచేస్తారు.''అని ముంబయికి చెందిన సీనియర్ జర్నలిస్టు అశోక్ వాంఖడే విశ్లేషించినట్టు ఒక 'వెబ్ సైట్' కథనం రాసింది.''మరత్వాడా ,విదర్భలలో ఎన్‌సీపీ,కాంగ్రెస్,శివసేన (ఉద్ధవ్ థాకరే గ్రూప్ )లను బలహీనపర్చడమే.ఈ మూడు పార్టీలు పవర్ కోల్పోయి చీకట్లో ఉన్నాయి.ఎన్‌సీపీ, శివసేన పార్టీలు సంక్షోభంలో పడిపోయాయి.దీనిని కేసీఆర్ సొమ్ము చేసుకుని ఈ పార్టీల నేతను బీఆర్ఎస్‌లో చేర్చుకుంటున్నారు.ఇది ఎవరికి ప్రయోజనం,అంతిమంగా బీజేపీకే.బీఆర్ఎస్‌కు బీజేపీ బీ టీమ్ అనే పేరొచ్చింది" అని వాంఖడే అన్నారు.

బిఆర్ఎస్ పేరిట కేసీఆర్ చేసిన హడావిడి అంతా ఇంతా కాదు.ఆరువందల కార్లతో మహారాష్ట్ర పండరీపూర్ తీర్థయాత్రకు వెళ్లారు.ఇంత బలగంతో ఒక పుణ్యక్షేత్రానికి రావడం ఆ ప్రాంత ప్రజలను ఆశ్చర్యపరిచింది.ఇదంతా ధన, అధికార ప్రదర్శన అని, ఇక్కడ కష్టాల్లో ఉన్న ఈ మూడు పార్టీల చిన్నాచితకా లీడర్లను ఆకట్టుకునే ప్రయత్నమని ప్రచారం సాగింది. కేసీఆర్ దగ్గర అపరిమితంగా ధనబలం ఉన్నట్టు మహారాష్ట్ర వాసులకు కేసీఆర్ ఒక ఇంప్రెషన్ ఇచ్చారు. ప్రతిపక్ష పార్టీల కిందిస్థాయి నేతలు,ఎన్‌సీపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరితే ఈ పార్టీలు బలహీనపడితే బీఆర్ఎస్ వల్ల తమకు ప్రయోజనం ఉందని బీజేపీ భావించింది.

"బీఆర్ఎస్ హడావిడి,కేసీఆర్ గంభీరోపన్యాసాల ప్రభావం ఢిల్లీకి చేరలేదు.ఢిల్లీలో బీఆర్ఎస్ జెండా ఎగరేస్తానన్నపుడు కేసీఆర్‌ప్రధాని మోదీ ప్రత్యర్థులంటే ఎవరూ నమ్మలేదు.కేసీఆర్ అంతిమంగా బీజేపీకే దగ్గరవుతారని అప్పట్లో ఉత్తరాది పార్టీలు భావించాయి.కేసీఆర్ మొదట కాంగ్రెసేతర,బీజేపీయేతర కూటమి అన్నారు.అది అటకెక్కింది.బీఆర్ఎస్ పెట్టాక ఆయన ప్రతిపక్ష పార్టీల కూటమిలో చేరరని మోదీ భావించారు.బీఆర్ఎస్ వల్ల తమకే ప్రయోజనమని బీజేపీ నాయకత్వం అంచనా వేసింది.అదంతా గతం.2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడం,2024 లోక్ సభ ఎన్నికల్లో 'డకవుట్' కావడంతో కేసీఆర్ తీవ్ర నిరాశానిస్పృహల్లో కూరుకుపోయారు.

2014 నుంచి కేసీఆర్ 'వాక్పటిమ'కు గాయపడని ప్రత్యర్థి రాజకీయ నాయకులెవరూ లేరు. ఆ అభిప్రాయాన్ని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బ్రేకు చేయగలిగారు. అంతకు ముందు టీఆర్ఎస్ మీద బిజెపి తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన దాడి కేసీఆర్ అంటే గిట్టని వారిని బాగా అకట్టుకుంది. సంజయ్‌కు పరుష పదజాలం మీద పట్టు ఉంది.ఆయన పిట్టకథలు చెప్పే ధోరణి,బీజేపీ అభిమానుల్లో ఉత్సాహం నింపాయి.కానీ బీజేపీలో 'అగ్రెసివ్ నెస్' గా దూసుకెళ్లిన సంజయ్‌ను ఆ పదవి నుంచి తీసేశారు.కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డిని అధ్యక్షుణ్ని చేశారు.బీజేపీలో మార్పుల వెనుక కేసీఆర్ 'అదృశ్య హస్తం' ఉందన్న ప్రచారమూ జరిగింది. కేసీఆర్ దగ్గర బాగా డబ్బుంది.అయితే,దేశంలోని ప్రధాన పార్టీల్లో ఒక్కరు కూడా ఆయనతో లేరు. దేశాన్ని ఏలాలనుకుంటున్న వ్యక్తి ఇప్పుడు ఏకాకి. బీజేపీకి మంచి అవకాశాలు ఉన్నా,ఆ పార్టీ చేస్తున్న తప్పిదాలు,అంతర్గత కుమ్ములాటల కారణంగా అధికారంలోకి వచ్చే అవకాశాలను చేజార్చుకుంటోందన్న విశ్లేషణలున్నవి.

తెలంగాణలో రాజకీయాలు 2023 చివరి నుంచి అత్యంత వేగంగా మారిపోతున్నవి.కాంగ్రెస్,బీఆర్ఎస్,బీజేపీ,ఎంఐఎం,టీజేఎస్, కమ్యూనిస్ట్ లాంటి పార్టీలు ఉండగా చిన్న చిన్న పార్టీలు చాలానే ఉన్నాయి.కాగా బీసీ నినాదంతో మరో కొత్త రాజకీయ పార్టీ పురుడుపోసుకునే అవకాశం ఉందని రాజ్యసభ ఎంపీ,బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అంటున్నారు.బీసీల కోసం ప్రత్యేక రాజకీయ పార్టీ పెట్టాలనే డిమాండ్లు చాలా కాలంగా ఉన్నట్టు ఆయన చెబుతున్నారు.మరో వైపు కొత్త సంవత్సరమైనా దక్షిణాది రాష్ట్రాల్లో బలపడేందుకు బీజేపీ ఎత్తులకు పై ఎత్తులు వేస్తోంది.కొత్త సంవత్సరం బీజేపీ జాతీయ అధ్యక్షుడితో పాటు వివిధ రాష్ట్రాలకు కొత్త అధ్యక్షులను నియమించనున్నారు.తెలంగాణలో వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు హైదరాబాద్ మహానగర పాలక సంస్థకు ఎన్నికలు జరగనున్నాయి.కొత్త సంవత్సరంలో తెలంగాణ బీజేపీకి కొత్త అధ్యక్షుడిని నియమించనున్నారు.

ఇదిలా ఉండగా బిఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఏప్రిల్ లో ఫార్మ్ హౌజ్ నుంచి వెలుపలికి రానున్నట్టు,వరంగల్ లో భారీ బహిరంగ సభ ద్వారా ఆయన 'పిడుగుపాటు'లా వస్తారని బిఆర్ఎస్ కార్యకర్తలు అంటున్నారు.రేవంత్ రెడ్డి రాజకీయంగా శక్తిమంతునిగా మారిన సంగతిని కేసీఆర్ గ్రహించలేదనుకోలేం. ఆయన 'బయటకు' వచ్చాక ఏమి మాట్లాడుతారు?రేవంత్ పాలనపై ఎలాంటి బాణాలు సంధిస్తారో చూడవలసి ఉన్నది.



- ఎస్.కే.జకీర్, సీనియర్ జర్నలిస్ట్

> 2023 డిసెంబర్ మొదటి వారం నుంచి తెలంగాణలో లెక్కలు మారిపోయాయి. రాజకీయ బలాబలాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తున్నది.కాంగ్రెస్ ప్రభుత్వానికి,సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ఆశించినంత స్పందన లేదు. ప్రజల్లో కేసీఆర్ పార్టీ పట్ల పలు కారణాల వల్ల సానుభూతి రావడం లేదు.ఇందుక్కారణం కేసీఆర్ హయాంలో జరిగిన పెక్కు కుంభకోణాలు ఒక్కొక్కటిగా వెలుగు చూడడం,కేసీఆర్ కుటుంబం 'దోపిడీ' తతంగంపై రేవంత్ విచారణ కమిషన్లు నియమించడమే.సామాన్య ప్రజల్లో కేసీఆర్ పట్ల,ఆయన కుటుంబ సభ్యుల పట్ల ఎట్టి పరిస్థితుల్లోనూ సానుకూలత ఏర్పడకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెమ్మదిగా అడుగులు వేస్తున్నారు.

> బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఏప్రిల్ లో ఫార్మ్ హౌజ్ నుంచి వెలుపలికి రానున్నట్టు,వరంగల్ లో భారీ బహిరంగ సభ ద్వారా ఆయన 'పిడుగుపాటు'లా వస్తారని బిఆర్ఎస్ కార్యకర్తలు అంటున్నారు.రేవంత్ రెడ్డి రాజకీయంగా శక్తిమంతునిగా మారిన సంగతిని కేసీఆర్ గ్రహించలేదనుకోలేం. ఆయన 'బయటకు' వచ్చాక ఏమి మాట్లాడుతారు? రేవంత్ పాలనపై ఎలాంటి బాణాలు సంధిస్తారో చూడవలసి ఉన్నది.

> బిఆర్ఎస్ పేరిట కేసీఆర్ చేసిన హడావిడి అంతా ఇంతా కాదు.ఆరువందల కార్లతో మహారాష్ట్ర పండరీ పూర్ తీర్థయాత్రకు వెళ్లారు. ఇంత బలగంతో ఒక పుణ్యక్షేత్రానికి రావడం ఆ ప్రాంత ప్రజలను ఆశ్చర్యపరిచింది.ఇదంతా ధన, అధికార ప్రదర్శన అని, ఇక్కడ కష్టాల్లో ఉన్న ఈ మూడు పార్టీల చిన్నాచితకా లీడర్లను ఆకట్టుకునే ప్రయత్నమని ప్రచారం సాగింది. కేసీఆర్ దగ్గర అపరిమితంగా ధనబలం ఉన్నట్టు మహారాష్ట్ర వాసులకు కేసీఆర్ ఒక ఇంప్రెషన్ ఇచ్చారు. ప్రతిపక్ష పార్టీల కిందిస్థాయి నేతలు,ఎన్‌సీపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరితే ఈ పార్టీలు బలహీనపడితే బీఆర్ఎస్ వల్ల తమకు ప్రయోజనం ఉందని బీజేపీ భావించింది.

**రచనలకు ఆహ్వానం**

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా: editor@mahaadaily.com | whatsapp- 7436939999

# మంత్రి సీతక్క, సత్తు మల్లేష్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన కంది శ్రీనివాస రెడ్డి



**ఆదిలాబాద్ మహా:** ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి అనేక సామాజిక సేవలు చేస్తూ ప్రజా క్షేత్రం లో మంచి నాయకుడిగా వ్యవహరిస్తూనే ఇటు అమ్మ న్యూస్ స్థాపించి నాయకుల అవినీతిని ఎండగడుతూ ప్రజల సమస్యల ను వెలుగులోకి తేవడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లో కి తీసుకెళ్లడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం హైదరాబాద్ లో కరీంనగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ తో కలిసి ఆమె ఏఎన్ఎన్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి కి సీతక్క సత్తు మల్లేష్ ల సహకారం ఎంతో ఉందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. ముఖ్యంగా నియోజక వర్గానికి విధుల విడుదలలో ఎంతో సహకారమందించారన్నారు. నియోజకవర్గంలో పార్టీ పటిష్ఠత కోసం జిల్లా ఇంచార్జ్ మంత్రిగా ఎంతో కృషి చేశారన్నారు. ఇటు సత్తు మల్లేష్ కూడా పార్టీ బలోపేతం కోసం మంచి సలహాలు సూచనలు అందించారని వారివురికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎన్ సీఈవో కంది రామచంద్రారెడ్డి , బ్యూరోచీఫ్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

# కుల గణన డేటా

## అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

**హైదరాబాద్, మహా :** ప్రజల అవసరాలపై మెరుగైన అవగాహన పొందడానికి రాష్ట్రవ్యాప్తంగా కుటుంబాల గణన సమయంలో సేకరించిన భారీ డేటాను విశ్లేషించి, ఫలితంగా వారికి తగిన పథకాలను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా కనీసం 1.13 కోట్ల మంది కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి అధికారులు ఎన్యుమరేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. కుల గణన కాకుండా, సిబ్బంది ప్రజల ఆర్థిక స్థితి, సామాజిక సౌకర్యాల డేటాను కూడా సేకరించారు. డేటా విశ్లేషణ అనేది పరిస్థితి యొక్క స్థూల చిత్రాన్ని అర్థం చేసుకోవడానికి వివిధ వర్గాల కింద ముడి సమాచారాన్ని వేరు చేయడం. డేటా ఆధారంగా, ఆరు హామీలను అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, అర్హులైన అభ్యర్థులను గుర్తించి, వారికి కొత్త సంవత్సరం నుండి మెరుగైన సామాజిక ప్రయోజనాలను అందించడానికి సిద్ధంగా ఉంది. డేటాను విశ్లేషించేందుకు ప్రభుత్వం సరికొత్త సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తోంది. వెనుకబడిన తరగతి వర్గాలు, వారి ఉప కులాల నుండి వచ్చిన వ్యక్తుల సంఖ్య, వారి ఆర్థిక స్థితి, ఇతరుల సంఖ్యను కూడా ఈ డేటా ప్రభుత్వం తెలుసుకోవడానికి అనుమతిస్తుంది. అదేవిధంగా, దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్న వారి సమగ్ర మదింపును సిద్ధం చేయడానికి కూడా ఈ డేటా అధికారులకు సహాయపడుతుంది. ఈ డేటా పేదలు ప్రభుత్వ ప్రయోజనాలను పొందడానికి సహాయపడుతుంది. విద్యార్థులు, మహిళలు, వృద్ధుల కోసం రూపొందించిన సంక్షేమ కార్యక్రమాలపై కూడా ప్రభుత్వం దృష్టి సారించింది.

# వరల్డ్ పాపులేషన్

## రేపటికి ప్రపంచ జనాభా 809 కోట్లు

**2004లో పాపులేషన్ ఎంత పెరిగిందంటే**

**2024లో 7.1 కోట్లు పెరిగిన ప్రపంచ జనాభా**

**న్యూ ఇయర్ నాటికి అమెరికా జనాభా 34.1 కోట్లు**

**అమెరికా సెన్సస్ బ్యూరో నివేదిక అంచనా**



**న్యూయార్క్, మహా :** గత ఏడాదిలో(2024) ప్రపంచ జనాభా 7.1 కోట్లు పెరిగి కొత్త సంవత్సరం నాటికి 809 కోట్లకు చేరుకుంటుందని మంగళవారం విడుదలైన అమెరికా జనాభా బ్యూరో నివేదిక అంచనా వేసింది. 2023తో పోలిస్తే 2024లో జనాభా పెరుగుదల స్వల్పంగా తగ్గి 0.9 శాతంగా నమోదైంది. 2025 జనవరిలో ప్రపంచ జనాభా 7.5 కోట్లు పెరుగుతుందని, ప్రతి సెకనుకు 4.2 జననాలు, 2.0 మరణాలు ప్రపంచవ్యాప్తంగా నమోదవుతాయని నివేదిక అంచనా వేసింది. 2024లో అమెరికా జనాభా 26 లక్షలు పెరుగింది. కొత్త సంవత్సరం నాటికి అమెరికా జనాభా 34.1 కోట్లకు చేరుతుందని సెన్సస్ బ్యూరో అంచనా వేసింది. 2025 జనవరిలో అమెరికాలో ప్రతి 9 సెకండ్లకు ఒక జననం, ప్రతి 9.4 సెకండ్లకు ఒక మరణం ఉంటుందని అంచనా. ప్రతి 23.2 సెకండ్లకు అమెరికా జనాభాకు ఒక అంతర్జాతీయ వలస జత అవుతుందని నివేదిక తెలిపింది. జననాలు, మరణాలు, అంతర్జాతీయ వలసలు అన్నీ కలిపి అమెరికా జనాభాలో ప్రతి 21.2 సెకండ్లకు ఒక వ్యక్తి పెరుగుదల ఉంటుందని పేర్కొన్నది. 2020 దశకంలో అమెరికా జనాభా దాదాపు 97 లక్షలు పెరిగింది. పెరుగుదల రేటు 2.9 శాతంగా ఉంది. 2010 దశకంలో అమెరికా జనాభా పెరుగుదల 7.4 శాతం ఉంది. 1930 దశకం తర్వాత ఇదే అత్యంత తక్కువ శాతం పెరుగుదల కావడం గమనార్హం,

# తప్పుడు ప్రచారం చేసుకోవడం బాబుకు అలవాటేగా

## రాష్ట్ర రహదారులపై టోల్ టాక్స్ వసూలు దుర్మార్గం

**అన్ని శాఖలను ప్రైవేట్ పరం చేసేందుకు యత్నిస్తున్నారు.. మంత్రి అంబటి రాంబాబు**

**ఏపీ:** సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు మరోసారి ఫైరయ్యారు. మంగళవారం తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'గోదావరి పనకచర్ల అనుసంధానం అనేది 280 టీఎంసీలతో నిర్మించాలనేది వైఎస్ జగన్ ఆలోచన. కానీ, దానిని చంద్రబాబు తన ఆలోచనగా అంటూ ప్రచారం చేసుకుంటున్నారు. అయినా, తప్పుడు ప్రచారాలు చేసుకుంటూ పబ్బం గడుపుకోవడం బాబుకు అలవాటేగా. వైసీపీ ప్రభుత్వం చేపట్టిన పథకాలను తామే చేపట్టినట్లుగా ప్రచారం చేసుకుంటున్నారు. రాష్ట్ర రహదారులపై టోల్ టాక్స్ వసూలు చేయడం అత్యంత దుర్మార్గం. కూటమి నాయకుల జేబులు నింపేందుకే తెలుగు తల్లి జలహారతి అనే నూతన కార్యక్రమం. మొత్తానికి కూటమి ప్రభుత్వం ముణ్ణాళ్ల ముచ్చగా మిగిలిపోతుంది. కేవలం ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వం ప్రజా



వ్యతిరేకతను మూటకట్టుకుంది. ప్రభుత్వంలోని అన్ని శాఖలను ప్రైవేట్ పరం చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు' అంటూ అంబటి పేర్కొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా పోలీసులకు 18 పతకాలు

## ఇద్దరికి ఉత్తమ సేవ, 16 మందికి సేవ పతకాలు

**అభినందనలు తెలిపిన ఎస్పీ గౌస్ ఆలం**

**ఆదిలాబాద్, మహా:** నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పోలీసు పతకాలలో ఆదిలాబాద్ జిల్లా పోలీసులు 18 పతకాలు సాధించారు. ఇందులో ఇద్దరికి ఉత్తమ సేవా పతకాలు 16 మందికి సేవా పతకాలు అందనున్నాయి. పతకాలు పొందిన అధికారులకు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. పోలీసు వ్యవస్థ నందు విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, విధుల నందు అంకితభావం, క్రమశిక్షణతో అహర్నిశలు పోలీసు వ్యవస్థకు పాటుపడిన వారికి తగిన ప్రతిఫలం లభిస్తుందని ఆయన తెలిపారు.

**ఉత్తమ సేవ పథకాలను పొందిన అధికారులు**

1) సలాం దిలీప్, ఏఎస్ఐ ఉట్నూర్,
2) సయ్యద్ అన్వర్ ఉల్ హక్, డి ఎస్ బి ఎస్ ఐ,

**సేవా పథకం పొందిన అధికారులు**

1) సిహెచ్ నాగేందర్, ఉట్నూర్ డి.ఎస్.పి.
2) కె ఆర్ సురేందర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి.
3) ఎస్ శేషారావు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్, అటాచ్డ్ నిజామాబాద్.
4) జి గౌరయ్య, ఏ ఆర్ ఎస్ ఐ, ఎ ఆర్ అదిలాబాద్.
5) రాథోడ్ మారుతి, ఏఎస్ఐ, నేరడిగొండ.
6) జె గున్వంత్, ఏఆర్ఎస్ఐ, ఏ ఆర్ ఆదిలాబాద్.
7) పి గోవిందరావు, ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ అదిలాబాద్.
8) రాథోడ్ భరత్, హెడ్ కానిస్టేబుల్ డిటిసి.
9) బి సంతోష్ హెడ్ కానిస్టేబుల్ డిసిఆర్బి.
10) జె భారతి, ఉమెన్ హెడ్ కానిస్టేబుల్, డబ్ల్యూపీఎస్.
11) బి గంగారెడ్డి, గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్.
12) ఎం దేవిదాస్, రూరల్ పోలీస్ స్టేషన్.
13) ఎస్ సీతారామరాజు, ఏ ఆర్ కానిస్టేబుల్.
14) ఎం భూమన్న, ఏఆర్ కానిస్టేబుల్.
15) ఎస్ స్వామి, జైనథ్ పోలీస్ స్టేషన్.
16) సిహెచ్ దేవిదాస్, డిస్టిక్ స్పెషల్ బ్రాంచ్ ఆదిలాబాద్

# పలువురు ఐఏఎస్ ఆఫీసర్లకు శుభవార్త

## పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ

**ఇద్దరు ఐపీఎస్ అధికారులకు కూడా ప్రమోషన్**

**ఏపీ:** నూతన సంవత్సరం సందర్భంగా పలువురు ఐఏఎస్ ఆఫీసర్లకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఐఏఎస్ అధికారులు సాల్మన్ ఆరోక్యరాజ్, సురేశ్ కుమార్ లకు పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. 2000 బ్యాచ్ కు చెందిన ఈ ఇద్దరు అధికారులకు ముఖ్య కార్యదర్శి హోదాను కల్పిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. మౌలిక సదుపాయల కల్పన, పెట్టుబడులు శాఖ ముఖ్య కార్యదర్శిగా సురేష్ కుమార్ ను రీడిజిగ్నేట్ చేస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అదేవిధంగా 2009 బ్యాచ్ కు చెందిన ఐఏఎస్ అధికారులు వీరపాండ్యన్, సీహెచ్ శ్రీధర్, కార్తికేయ మిశ్రాలకు కార్యదర్శి హోదా కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సీఈఓగా వీరపాండ్యన్, సీఎంఓ కార్యదర్శిగా కార్తికేయ మిశ్రాగా కొనసాగనున్నారు.

## ఈ నెల 13న ఆస్ట్రేలియాకు సీఎం రేవంత్

**హైదరాబాద్, మహా: ఈ నెల 13న సీఎం రేవంత్ రెడ్డి ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్నారు. జనవరి 17 వరకు ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసే క్రీడా విశ్వవిద్యాలయం కోసం క్వీన్స్ ల్యాండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీని ఆయన సందర్శించి, అక్కడి విధానాలను పరిశీలించనున్నారు. సీఎంతోపాటు ప్రభుత్వ సలహాదారు, స్పోర్ట్స్ చైర్మన్, ఎండీ కూడా ఆస్ట్రేలియాకు వెళ్లనున్నారు.**

# ఆదిలాబాద్ జిల్లాలో న్యూ ఈయర్ జోష్

**ఆదిలాబాద్, మహా:** నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు జిల్లా ప్రజానీకం సిద్ధమవుతోంది. గతేడాది మిగిల్చిన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ...రానున్న సంవత్సరంపై కొంగొత్త ఆశలతో ప్రజలు నూతన సంవత్సరానికి ఆహ్వానం పలకనున్నారు. జిల్లావ్యాప్తంగా కొత్త సంవత్సరానికి స్వాగతం పలికే వేడుకలకు సర్వం సిద్ధం చేసుకుంటున్నారు. నూతన సంవత్సరాన్ని ఘనంగా ఆహ్వానించడానికి సన్నద్ధం అవుతున్నారు. 2024 మిగిల్చిన తీపి గుర్తులు, మంచి, చెడును నెమరు వేసుకుంటూ.. రానున్న ఏడాది అంతా మంచే జరగాలన్న సానుకూల దృక్పథాన్ని కనబరుస్తూ వేడుకలను జరుపుకునేందుకు సిద్ధమవుతున్నారు. నూతన సంవత్సర ఘడియలలో సందడి చేయడానికి ఉత్సాహ పడుతున్నారు. ఇందుకోసం ప్రధాన కూడళ్లలో కేకులు, బిర్యానీ పాయింట్ల దుకాణాలు ప్రత్యేకంగా వెలిశాయి. ఆట పాటలతో ఉత్సాహంగా నూతన సంవత్సరానికి



ఆహ్వానం పలికేందుకు అవసరమైన ఏర్పాట్లలో యువత నిమగ్నమయింది. ప్రధాన కూడళ్ల వద్ద ప్రత్యేకంగా దుకాణాలు వెలియడంతో సందడి వాతావరణం నెలకొంది. ఆయా కాలనీలు, అపార్ట్ మెంట్ లలో వేడుకలను జరుపుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. డీజే చప్పుల్లు, నృత్యాల నడుమ నూతన సంవత్సరానికి ఆహ్వానం పలకనున్నారు. ఇక నూతన సంవత్సర వేడుకల్లో శృతి మించకుండా తగు జాగ్రత్తలు పాటించాలని పోలీసులు సూచనలు చేస్తున్నారు.




# ప్రాథమిక వ్యవసాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 31 మహా:** సహకార సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఏదుల పాండురంగారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు ఎల్లప్పుడు సాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల సంతాపం తెలుపుతూ చిత్రపటానికి నివాళులు ఘటించారు. ఇటీవల మరణించిన సహకార సంఘం బ్యాంకు ఖాతాదారు అయిన రైతు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సాగర సంగం సీఈవో బోసు పల్లి గణేష్, సంఘం డైరెక్టర్లు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశం గొప్ప మేధావిని కోల్పోయింది

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి తీరని లోటు

**గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి**



**అబ్దుల్లాపూర్ మెట్, డిసెంబర్ 31, మహా:** భారతదేశం గొప్ప మేధావిని కోల్పోయిందని గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. బాట సింగారం గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... మాజీ ప్రధాని మనోహన్ సింగ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. భారతదేశానికి విప్లవాతకమైన సంస్కరణలు తీసుకువచ్చారని కొనియాడారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం, ఆర్థికపరమైన గొప్ప సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి, డైరక్టర్లు జైపాల్ రెడ్డి, అంజయ్య, మేకం లక్ష్మి, రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్, నరసింహ, బండి మధుసూదన్ రావు, నవరాజ్, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గుప్తా, ఇబ్రహీంతో పాటు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా బద్రీనాథ్ గుప్తా

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 31, మహా:** ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా మంచాల మండలం బోడకొండ గ్రామానికి చెందిన బద్రీనాథ్ గుప్తా నియామకమయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు అమరావది లక్ష్మి నారాయణ, రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రటరీ గణేష్, రాష్ట్ర పొలిటికల్ చైర్మన్ చింతల రవి చేతుల మీదుగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభకు కోశాధికారిగా నియమించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఆర్యవైశ్య మహాసభ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని బద్రీనాథ్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గందే సురేష్, మాజీ అధ్యక్షుడు వేంకటేశం, బిలకంటి కిరణ్ పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, మహా:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ రాజర్షి షా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 2025వ సంవత్సరం ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబం ఆనందంతో గడపాలని, జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అభిలషించారు. నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని మరింత పట్టుదల, కృషితో విజయాలను కైవసం చేసుకోవాలని, నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి గెలుపునందించే సంవత్సరం కావాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1వ తేదీన



ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు అధికారులు, తదితరులు బొకేలు, పుష్ప గుచ్ఛాలకు బదులు పేద విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ఇతర సామగ్రి ఇవ్వాలని, వాటిని త్వరలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.



# మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై కేసు

**మంచిర్యాల, మహా:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మరో వివాదంలో ఇరుక్కున్నారు. పట్టణంలో జరిగిన ఓ దాడి కేసులో పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. బెల్లంపల్లి రామా టాకీస్ వీధిలో డిసెంబర్ 29 తేదీ రాత్రి ఆరిజిన్ డెయిరీ సీఈవో కందిమల్ల ఆదినారాయణపై దాడి జరిగింది. కాగా ఈ దాడిలో మొత్తం 10 మందిపై బాధితుడు ఆదినారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, రాగంశెట్టి సత్యనారాయణ(సతీష్), కొత్తపెల్లి శ్యామ్, రాజ్ కుమార్ (సన్నీబాబు)తోపాటు మరో ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు బెల్లంపల్లి వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ దేవయ్య తెలిపారు. ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రంగంలోకి దిగిన కేంద్రం

## హెచ్‌వన్- బీ వీసాల విషయమై ఆరా

**ఢిల్లీ:** అమెరికాలో హెచ్‌వన్- బీ వీసాలు కలిగిన భారతీయులపై వ్యతిరేక పరిస్థితులను కేంద్ర ప్రభుత్వం క్షుణ్ణంగా పర్యవేక్షిస్తుంది. చట్టబద్ధంగా పనిచేస్తున్న ఇండియన్స్ కు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఐటీ, కామర్స్, విదేశాంగ శాఖలను ప్రభుత్వం రంగంలోకి దించింది. వీసాల్లో మన కాంపిటీటివ్ పొజిషన్ పై ప్రభావం ఈ శాఖలు చూడనున్నాయి. వలస విధానంపై మస్క్, ట్రంప్ అనుచరుల మధ్య విభేదాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తున్నది.

# ప్రతి కార్మికుడికి డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలి

## ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర నర్సింగ్ నాయక్

**అబ్దుల్లాపూర్ మెట్, డిసెంబర్ 31, మహా:** ప్రతి కార్మికుడికి ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర హరి సింగ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాటసింగారం ఫ్రూట్ మార్కెట్ ఏఐటీయూసీ నూతన కమిటీ ఎన్నికకు జిల్లా కార్యవర్గ సభ్యులు కేతరాజు నరసింహ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అజ్మీర హరి సింగ్ నాయక్ హాజరై మాట్లాడుతూ.. కార్మికుల పిల్లలకు, ఉచిత విద్య, వైద్య సదుపాయాలు కనిపించాలన్నారు. అదేవిధంగా లేబర్ ఇన్స్యూరెన్స్ సదుపాయం కూడా కల్పించాలని, వారి కష్టానికి తగ్గట్టుగా ఫలితం ఉండాలని, ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలపై కార్మికుల హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

**నూతన కమిటీ ఎన్నిక**

బాటసింగారం ఫ్రూట్ మార్కెట్ ఏఐటీయూసీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడు హాజీ బాయి, అధ్యక్షుడు మక్సుద్ భాయ్ ఉపాధ్యక్షుడు షరీఫ్ బాయ్ రాములన్న, మున్నాభాయ్ అలీమ్ భాయ్, ప్రధాన కార్యదర్శి చిన్న గౌడ్ కోశాధికారిగా ఏం పోచయ్య కార్యదర్శిగా, శంకర్ నాయక్ సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 12 మంది కార్యవర్గం, 30 మంది కౌన్సిల్ సభ్యులతో ఈ కమిటీని ఎన్నుకున్నారు.



# ఆహారపు అలవాట్లపై విద్యార్థులకు అవగాహన

## గౌతమి గ్రూప్ ఆఫ్ స్కూల్ ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్

**ఎల్బీనగర్, డిసెంబర్ 31, మహా:** భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రజల ఆహారపు అలవాట్లపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి పాఠశాలల్లో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించాలని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. హయత్ నగర్ లోని ఆకాశ నగర్ లో ఉన్న గౌతమి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో కరస్పాండెంట్ వెంకటయ్య ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. అనంతరం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించి, నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. భారత్ దర్శన్ కల్చర్ ప్రోగ్రామ్స్ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన సమాచారాన్ని స్టీల్ ఎగ్జిట్ ద్వారా విద్యార్థులు ప్రదర్శించారు. ఆయా రాష్ట్రాలకు సంబంధించిన ఆచార వ్యవహారాలు, పిండి వంటలు, పండుగలు, పంటలు తదితర అంశాలను ప్రదర్శించారు. చదువుతోపాటు విద్యార్థులకు ఆట పాటలతో మానసిక ఉల్లాసం లభిస్తాయని కరస్పాండెంట్ వెంకటయ్య అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంతో విద్యార్థులకు భవిష్యత్తుపై అవగాహన ఏర్పడుతున్నది స్కూల్ ఇన్ చార్జి పూజ, కరాటే మాస్టర్ శివ,పీటీ శ్రీనివాస్ పేర్కొన్నారు. వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్మల్ అయ్యప్ప భక్తుల శబరి యాత్ర

**నిర్మల్, మహా:** కార్తీక మాసంలో మాల ధారణ చేసిన అయ్యప్ప భక్తులు మండల దీక్ష కాలం ముగియడంతో శబరి యాత్రకు బయలుదేరారు. నిర్మల్ జిల్లా సోన్ మండలం సిద్దులకుంట గ్రామంలో అయ్యప్ప భక్తులు మంగళవారం అయ్యప్ప స్వామిని అభిషేకించేందుకు స్వామికి ఎంతో ఇష్టమైన నెయ్యిని టెంకాయలో నింపుకొని ఇరుముళ్ళు కట్టుకున్నారు. ఈ సందర్భంగా గురు స్వామి జనార్ధన్ మాట్లాడుతూ.. 41 రోజులపాటు కఠోర దీక్ష చేసి అయ్యప్ప స్వామి దివ్య దర్శనం కొరకు శబరి యాత్ర చేయడం జరుగుతుందని తెలిపారు.



# కేరళ నర్సుకు దక్కని ఊరట..

## క్షమాభిక్షకు తిరస్కరణ
## ఉరిశిక్ష అమలుకు నెల రోజుల సమయం

**యెమెన్:** యెమెన్ దేశంలో అక్కడి వ్యక్తిని హత్య చేసిన కేసులో దోషిగా తేలి ఉరిశిక్ష పడిన భారతీయ నర్సు నిమిషా ప్రియకు ఆ దేశ అధ్యక్షుడి కరుణ దక్కలేదు. ఆమె పెట్టుకున్న క్షమాభిక్ష పిటిషన్‌ను తిరస్కరించారు. దీంతో ఆమె మరణశిక్షకు అధ్యక్షుడి ఆమోదం లభించినట్లయ్యింది. అయితే నర్సు మరణిశిక్షకు ఆమోదం తెలిపిన అధ్యక్షుడు రషద్ అల్‌అలిమి... ఆ శిక్ష అమలుకు మాత్రం నెల రోజుల గడవు ఇచ్చారు.



నిమిషా ప్రియ 2017లో తలాల్ అబ్దో మహదీ అనే యెమెన్ పౌరుడి నుంచి తన పాస్‌పోర్ట్‌ను తీసుకునే క్రమంలో అతడికి మత్తుమందు ఇంజెక్ట్ చేసి హత మార్చినట్లు కేసు నమోదైంది. అనంతరం పోలీసుల విచారణలో ఆమె హత్యకు పాల్పడినట్లు విచారణలో తేలింది. దీంతో ట్రయల్ కోర్టు 2018లో నిమిషాకు ఉరిశిక్ష విధించింది. దీనిపై నర్సు నిమిషా సుప్రీం కోర్టులో అప్పీల్ చేసింది. కానీ, సుప్రీంకోర్టు కింది కోర్టు తీర్పునే సమర్థిస్తూ తీర్పునిచ్చింది. దీంతో నిమిషా ప్రియ ఆ దేశ అధ్యక్షుడిని క్షమాభిక్ష కోరింది.

తాజాగా యెమెన్ అధ్యక్షుడు ఆమె క్షమాభిక్ష పిటిషన్‌ను తిరస్కరించారు. అయితే ఉరిశిక్ష అమలుకు మాత్రం నెల రోజుల సమయం ఇచ్చారు. ఈ పరిణామాలపై కేంద్ర విదేశాంగ శాఖ స్పందించింది. యెమెన్‌లో నిమిషా ప్రియా మరణశిక్ష అంశం తమ దృష్టికి వచ్చిందని.. శిక్ష నుంచి ప్రియను బయటపడేయటానికి ఆమె కుటుంబం చేస్తున్న ప్రయత్నాలు, పడుతున్న ఆవేదనను తాము అర్థం చేసుకున్నామని పేర్కొంది. ఈ విషయంలో భారత ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు స్పష్టం చేసింది. నిమిషా ప్రియను ఉరిశిక్ష నుంచి తప్పించడానికి ఆమె కుటుంబసభ్యులు ప్రయత్నాలు చేశారని, కానీ, క్షమాభిక్షను ఆ దేశ అధ్యక్షుడు తిరస్కరిండం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొంది. అయితే, కేరళలోని పాలక్కడ్ జిల్లాకు చెందిన నిమిషా ప్రియ ఉపాధి కోసం 2014లో భర్త, కూతురితో కలిసి యెమెన్ దేశానికి వెళ్లింది. ఆర్థిక కారణాలవల్ల భర్త థామస్, కూతురు కొద్ది రోజుల్లోనే స్వదేశానికి తిరిగి వచ్చారు. ఆమె మాత్రం అక్కడి ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తూ ఉండిపోయింది. ఈ క్రమంలో అక్కడే సొంతంగా క్లినిక్ ను ఏర్పాటు చేసుకోవాలని భావించింది.

ఇందుకోసం తన భర్త స్నేహితుడైన తలాల్ అబ్దో మహదీ సహాయాన్ని కోరింది. అక్కడ విదేశీయులు ఏదైనా సొంత వ్యాపారం లేదా సంస్థ ఏర్పాటు చేయడానికి అవసరమయ్యే లైసెన్స్ పొందాలంటే యెమెన్ జాతీయుల హామీ తప్పనిసరి. ఈ క్రమంలో ఆమె తలాల్ సాయం కోరింది. అయితే, నిమిషా ప్రియ పాస్‌పోర్టును తన దగ్గర పెట్టుకున్న తలాల్ అబ్దో.. ఆ తర్వాత దాన్ని తిరిగి ఇచ్చేందుకు నిరాకరించాడు. తన పాస్‌పోర్టును తిరిగి తీసుకోవడం కోసం అతడికి మత్తు మందు ఇచ్చి హత్యచేసింది.



## హైవేపై ఒకేసారి 50కి పైగా
# కార్లకు పంక్చర్
### భారీగా ట్రాఫిక్ జామ్

**ముంబై:** మహారాష్ట్రలోని ముంబైనాగ్‌పూర్ సమృద్ధి మహామార్గ్ పై ఎప్పుడూ లేనంతగా భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. అయితే, సోమవారం రాత్రి 10 గంటల సమయంలో మాలేగావ్, వనోజా టోల్ ప్లాజా మధ్య హైవేపై ఓ ఐరన్ బోర్డు విరిగిపడింది. దీంతో సుమారు 50కిపైగా ట్రక్కులు, కార్లు పంచర్ కావడంతో రోడ్డుపై ఆ వాహనాలు ఎక్కడికక్కడా నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో ఆ వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇదిలా ఉంటే.. సమృద్ధి మహామార్గ్‌ను నాగ్‌పూర్‌ముంబై మధ్య నిర్మిస్తున్నారు. మొత్తం 701 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారిని ప్రస్తుత సీఎం ఫడ్నవీస్ కలల ప్రాజెక్టు అని చెబుతుంటారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా రెండు దశలు పూర్తయ్యాయి. దీంతో 600 కిలోమీటర్లు అందుబాటులోకి వచ్చినట్లయింది. కాగా, డిజైన్ లోపాలతో హైవేపై తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

# దక్షిణ కొరియా అధ్యక్షుడికి భారీ షాక్

**సియోల్:** దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌కు భారీ షాక్ తగిలింది. ఎమర్జెన్సీ వివాదం విషయమై ఇప్పటికే అభిశంసనను ఎదుర్కొంటున్న ఆయనకు అక్కడి కోర్టు షాక్ ఇచ్చింది. దేశంలో మార్షల్ లా విధించిన కేసులో అరెస్టు చేసేందుకు తాజాగా వారెంట్ జారీ చేసింది. యోల్‌ను అదుపులోకి తీసుకుని, ఆయన కార్యాలయంలో తనిఖీలు నిర్వహించేందుకు న్యాయస్థానం అనుమతిచ్చిందని దర్యాప్తు అధికారులు వెల్లడించారు. దీంతో యోల్‌ను త్వరలోనే అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు అర్థమవుతుంది.

కాగా, ఈ నెల 3న దేశంలో ఎమర్జెన్సీ విధిస్తున్నట్లు యోల్ ప్రకటించడంతో సంచలనం రేపింది. ప్రస్తుతం ఈ కేసులో అధ్యక్షుడిని పోలీసులు, రక్షణ మంత్రిత్వ శాఖ, అవినీతి నిరోధక శాఖల అధికారులతో కూడిన సంయుక్త బృందం విచారిస్తున్నది. అయితే, ఇప్పటికే ఈ కేసులో మూడుసార్లు పిలిచినప్పటికీ యోల్ విచారణకు హాజరుకాకపోవడంతో



అరెస్టు వారెంట్ జారీ చేయాలని పోలీసులు కోర్టును కోరారు. పోలీసుల విజ్ఞప్తిని కోర్టు అంగీకరించింది. విచారణలో నేరం రుజువైతే ఆయనకు జీవిత ఖైదు లేదా మరణశిక్ష విధించే అవకాశం లేకపోలేదని చెబుతున్నారు.



### మణిపూర్ ప్రజలకు క్షమాపణలు
## అల్లర్లపై స్పందించిన సీఎం బీరెన్ సింగ్

**మణిపూర్:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్ లో రెండు జాతుల మధ్య వైరంతో ఏడాదిన్నరగా అట్టుడుకుతున్న విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ తాజాగా స్పందించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రజలకు ఆయన క్షమాపణలు చెప్పారు. 2025లో రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొంటాయని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. 'ఈ సంవత్సరం మొత్తం మణిపూర్‌లో చాలా దురదృష్టకరంగా సాగింది. గతేడాది మే 3 నుంచి నేటి వరకు రాష్ట్రంలోని పరిణామాల విషయంలో ప్రజలకు క్షమాపణ చెబుతున్నాను. చాలా మంది తమ కుటుంబ సభ్యులను కోల్పోయారు. ఇళ్లను కోల్పోయారు. అందుకు నేను చింతిస్తున్నాను. మీ నుంచి క్షమాపణలు కోరుతున్నాను. అయితే గత నాలుగు నెలలుగా శాంతి భద్రతల పురోగతిని చూసిన తర్వాత 2025 నాటికి రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొంటాయని నేను భావిస్తున్నాను. ఇప్పటివరకూ జరిగిన తప్పులను క్షమించి.. మణిపూర్‌లోని 35 తెగలు కలిసి సామరస్యంగా జీవించాలని విజ్ఞప్తి చేస్తున్నాను' అంటూ ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. గత మే నెలలో మణిపూర్‌లో చెలరేగిన ఘర్షణలు యావత్ దేశాన్ని కలవరపరిచాయి. మైతీలకు రిజర్వేషన్ల అంశంపై కుకీలు, మైతీల మధ్య చిచ్చు రేగింది. రెండు జాతుల మధ్య వైరం హింసాత్మకంగా మారింది. ఇద్దరు మహిళలను కొందరు వ్యక్తులు నగ్నంగా ఊరేగించిన ఘటన దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది. పార్లమెంటును కూడా ఈ అంశం కుదిపేసింది. ఈ హింసాత్మక ఘటనల్లో 200 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 50 వేల మందికిపైగా నివాసాలను కోల్పోయారు. చాలామంది తీవ్రంగా గాయపడ్డారు.

# తమిళనాడులో గాజు వంతెన
## ప్రారంభించిన సీఎం స్టాలిన్... వైరలవుతున్న వీడియోలు

**చెన్నై:** దేశంలో ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో తమిళనాడు రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇక్కడ ప్రకృతి అందాలే కాదు ఎన్నో ప్రముఖ ఆలయాలు ఉన్నాయి. వీటిని చూసేందుకు దేశ నలుమూలల నుంచి ప్రజలు తమిళనాడుకు భారీగా పోటెత్తుతుంటారు. ఈ నేపథ్యంలో పర్యాటకులను ఆకర్షించేందుకు అక్కడి ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలను, మౌలిక వసతులను కల్పిస్తోంది. తాజాగా అక్కడ గ్లాస్ బ్రిడ్జ్ ను నిర్మించారు. బంగాళాఖాతం మధ్యన ఏర్పాటు చేసిన ఈ గాజు వంతెనను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించారు. ఇది దేశంలోనే మొట్టమొదటిది. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం తెగ వైరల్ అవుతున్నాయి. కన్యాకుమారి తీరంలో వివేకానంద స్మారక మండపానికి 77 మీటర్ల దూరంలో 2000 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి కరుణానిధి హయాంలో తిరువళ్లువర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆ విగ్రహ ప్రతిష్టాపన జరిగి జనవరి 1వ తేదీకి 25 ఏళ్లు పూర్తవుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తమిళనాడు ప్రభుత్వం



రెండు రోజులపాటు సిల్వర్‌జూబ్లీ వేడుకలు నిర్వహించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే వివేకానంద మండపం, తిరువళ్లువర్ విగ్రహాన్ని కలిపేలా దేశంలోనే మొదటిసారి సముద్రం మధ్యన ఈ గాజు వంతెనను నిర్మించారు. ఈ గాజు వంతెన పొడవు 77 మీటర్లు పొడవు, 10 మీటర్ల వెడల్పు ఉంటుంది. ఇక ఈ గ్లాస్ బ్రిడ్జి నిర్మాణానికి రూ. 37 కోట్ల వరకు ఖర్చయ్యింది.

## ఇవే ఈ ఏడాది ఆఖరి సూర్యాస్తమయాలు.. వివిధ ప్రాంతాల్లోని అరుదైన దృశ్యాలు

'పరుగులు పెడుతది కాలమూ.. నీకోసం ఆగదు ఏ క్షణమూ' అన్నట్లుగా సెకన్‌లు, నిమిషాలు, గంటలు, రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలు, దశాబ్దాలు, శతాబ్దాలు.. ఇలా కాలం కదిలిపోతూనే ఉంటుంది. సూర్యోదయాలు, సూర్యస్తమయాలు ఒకదాని వెంట ఒకటి నిర్విరామంగా జరుగుతూనే ఉంటాయి. మనం ఎక్కడ ఆగినా కాలం మాత్రం ఎవరి కోసం ఆగకుండా పరుగులు పెడుతూనే ఉంటుంది. ఓ ఏడాది గడిచిపోతుంది. మరో సంవత్సరం కొత్తగా వచ్చి చేరుతుంది. ఇలా ఇప్పటివరకు క్రీస్తు శకంలో 2024 సంవత్సరాలు గడిచిపోయాయి. ఇప్పుడు ప్రపంచ దేశాలు 2025వ ఏడాదికి ఘనంగా స్వాగతం పలుకుతున్నాయి. న్యూజిలాండ్‌లో ఇప్పటికే నూతన సంవత్సరం సంబురాలు జరుగుతున్నాయి. మరికొన్ని గంటల్లో అన్ని దేశాల్లో కొత్త సంవత్సర సంబురాలు అంబరాన్ని అంటనున్నాయి. మనమూ సంబురాలకు కొన్ని గంటల దూరంలో ఉన్నాం. కానీ అంతకంటే ముందు 2024 ఏడాదికి సంబంధించి సూర్యుడు ఆఖరిసారి అస్తమిస్తున్నాడు. న్యూజిలాండ్ సహా తూర్పు దేశాల్లో ఇప్పటికే సూర్యుడు అస్తమించగా.. మన దేశంలోనూ ఈశాన్య రాష్ట్రాల్లో, అస్సాం, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల్లో సూర్యుడు అస్తమించాడు. మరికొన్ని నిమిషాల్లో దేశమంతటా సూర్యుడు అస్తమించనున్నాడు. ఈ ఏడాది ఆఖరి సూర్యాస్తమయానికి సంబంధించి వివిధ రాష్ట్రాల్లో కెమెరాకు చిక్కిన అరుదైన దృశ్యాలను కింది వీడియోల్లో చూడవచ్చు..

# క్రీడా వార్తలు | SPORTS NEWS

# టెస్ట్ క్రికెట్‌కు రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించబోతున్నాడా..?

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ గత కొద్దికాలంగా పేలవమైన ఫామ్‌తో ఇబ్బందిపడుతున్నాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలోనూ తన చెత్త ప్రదర్శనతో విమర్శలు ఎదుర్కొంటున్నాడు. ఈ క్రమంలో బోర్డర్ -గవాస్కర్ ట్రోఫీ సిరీస్ తర్వాత కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్న ది .



రోహిత్ వరుస వైఫల్యాల నేపథ్యంలో పలువురు మాజీలతో పాటు అభిమానులు సైతం విమర్శలు గుప్పిస్తున్నారు. రోహిత్ టెస్టుల్లో కొనసాగడం అవసరమా? అంటూ ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఈ నేపథ్యంలో బీసీసీఐతో పాటు సెలెక్టర్లు సైతం ఈ విషయంలో గురించి మాట్లాడినట్లుగా తెలుస్తున్నది. రోహిత్ తన మనసును మార్చుకునే అవకాశాలు చాలా తక్కువగానే ఉన్నాయని తెలుస్తున్నది. రోహిత్ ఎప్పుడు తిన నిర్ణయాన్ని ప్రకటిస్తాడన్న విషయంపై స్పష్టమైన సమాచారం లేదు. కానీ, జనవరి 3 నుంచి సిడ్నీ వేదికగా మొదలయ్యే ఐదో టెస్ట్ అనంతరం రిటైర్మెంట్‌పై ప్రకటన చేసే అవకాశాలు ఉన్నట్లుగా సమాచారం.

**ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్‌కి అర్హత సాధించకపోతే..**

టీమిండియా ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ (WTC) ఫైనల్‌కు అర్హత సాధించగలిగితే.. రోహిత్ అప్పటి వరకు కొనసాగేలా సెలెక్టర్లు ఒత్తిడి తీసుకువచ్చేందుకు అవకాశాలున్నాయి. నాలుగో టెస్ట్ ఓటమి తర్వాత టీమిండియా ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు కాస్త దూరమైంది. ప్రస్తుతం, ఫైనల్ ఆశలు కాస్త ఉన్నా.. అది ఇతర జట్లపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. మెల్‌బోర్న్ టెస్ట్‌లో పరాజయం అనంతరం రోహిత్ విలేకరుల సమావేశంలో పాల్గొన్నాడు. గతంలో ఏం జరిగిందో ఆలోచించాల్సిన అవసరం లేదని.. సహజంగానే కొన్ని ఫలితాలు తమకు అనుకూలంగా లేదన్నాడు. బాక్సింద్ డే టెస్ట్‌లో ఓటమి తనకు మానసిక వేదనను మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశాడు. అనుకున్నది చేయలేని సమయంలో.. మానసిక సంఘర్షణ ఉంటుందని రోహిత్ పేర్కొన్నాడు. బాక్సింగ్ డే టెస్టు నిరాశపరిచిందన్న రోహిత్.. మ్యాచ్‌లు గెలిచేందుకు మార్గాలు ఉంటాయని.. వాటిని అన్వేషించలేకపోయామని చెప్పుకొచ్చాడు. చివర వరకు పోరాడాలని నిర్ణయించినా.. దురదృష్టవశాత్తు అలా చేయలేకపోయామని చెప్పాడు.

### మూడు టెస్టుల్లో 31 పరుగులు

ఆస్ట్రేలియాతో జరిగిన మూడు టెస్టుల్లో రోహిత్ 31 పరుగులు చేశాడు. బోర్డర్-గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో భాగంగా పెర్త్ వేదికగా జరిగిన మ్యాచుకు రోహిత్ దూరమయ్యాడు. రోహిత్ గైర్హాజరీలో మిస్టరీ బౌలర్ కెప్టెన్‌గా కొనసాగాడు. తొలి టెస్ట్‌లో 295 పరుగుల తేడాతో తొలి టెస్ట్‌లో టీమిండియా విజయం సాధించింది. అడిలైడ్‌లో జరిగిన టెస్టుతో మళ్లీ టీమిండియాతో రోహిత్ చేశాడు. డే-నైట్ టెస్ట్‌లో టీమిండియా ఓటమిపాలైంది. ఆ తర్వాత గబ్బా, మెల్‌బోర్న్‌లో టెస్టుల్లోనూ పరాజయం తప్పలేదు. రోహిత్ ఐదు ఇన్నింగ్స్‌లో 6.20 సగటుతో 31 పరుగులు చేశాడు. వరుసగా ఐదు ఇన్నింగ్స్‌లో కలిపి 3, 6, 10, 3, 9 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఆస్ట్రేలియా గడ్డపై ఏ విదేశీ కెప్టెన్‌కైనా అత్యల్ప సగటు ఇదే. ఓ వైపు జట్టు ఓటమి.. మరో వైపు రోహిత్ ప్రదర్శనపై విమర్శలు వెల్లువెత్తుతుండడంతో రోహిత్ రిటైర్మెంట్‌కు సిద్ధమయ్యాడని తెలుస్తున్నది. ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు అర్హత సాధించకపోతే సిడ్నీ టెస్ట్ తర్వాత రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించే అవకాశాలున్నట్లుగా పలు నివేదికలు పేర్కొన్నాయి.

# యువ ఆల్‌రౌండర్ నితీశ్‌రెడ్డిని
## ప్రశంసలతో ముంచెత్తిన సునీల్ గవాస్కర్..!

టీమిండియా యువ ఆల్‌రౌండర్ నితీశ్‌కుమార్ రెడ్డిని మాజీ కెప్టెన్ సునీల్ గవార్కర్ ప్రశంసలతో ముంచెత్తారు. భారత క్రికెట్ షైనింగ్ స్టార్‌గా పేర్కొన్నారు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టెస్టు మ్యాచ్‌లో టీమిండియా కష్టాల్లో ఉన్న సమయంలో నితీశ్ అద్భుత సెంచరీ సాధించాడు. నితీశ్‌కు టెస్టు కెరీర్‌లో ఇదే తొలి సెంచరీ. మెల్‌బోర్న్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 114 పరుగులు చేశాడు. అయితే, ఈ ఇన్నింగ్స్‌తో జట్టును గెలువలేకపోయింది. హార్దిక్‌తో నితీశ్‌ను గవాస్కర్ పోల్చారు. తొలి నాళ్లలో హార్దిక్ కంటే నితీశ్ చాలా బెటర్ అని చెప్పారు. స్పోర్ట్స్ వెబ్‌సైట్ కాలమ్ రాశారు. యువ స్టార్‌లలో ఒకరైన నితీశ్‌కుమార్ రెడ్డిని మెల్‌బోర్న్ టెస్ట్ తెరపైకి తెచ్చింది.



హైదరాబాద్ ఫ్రాంచైజీకి ఆడుతున్న సమయంలోనూ భారత క్రికెట్ జట్టు అభిమానుల దృష్టిని ఆకర్షించాడు. ఐపీఎల్‌తో పాటు ఫస్ట్ క్లాస్‌లో పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. కానీ, అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీకి నితీశ్‌కు టెస్ట్ క్రికెట్‌లో ఎంట్రీ ఇచ్చేందుకు అవకాశం కల్పించింది. నితీశ్ పెర్త్, అడిలైడ్ టెస్టుల్లో 40 కంటే ఎక్కువగా పరుగులు చేశాడు. కానీ, తొలిసారిగా మెల్‌బోర్న్ టెస్టులో 50 కంటే ఎక్కువ పరుగులు చేశాడు. ఆ తర్వాత దాన్ని సెంచరీగా మలచడంలో సఫలమయ్యాడు. ఆస్ట్రేలియాలో టెస్టుల్లో సెంచరీ చేసిన మూడో అతి పిన్న వయస్కుడిగా నితీశ్ నిలిచాడు. సచిన్ టెండూల్కర్, రిషబ్ పంత్ మాత్రమే ఈ ఘనత సాధించారు. మెల్‌బోర్న్ టెస్ట్ నితీశ్‌రెడ్డికి ప్రత్యేకంగా నిలిచింది. ఎందుకంటే సెంచరీ సాధించిన సమయంలో నితీశ్‌రెడ్డి తండ్రి ముత్యాల రెడ్డి సైతం అక్కడే ఉన్నారు. సెంచరీ తర్వాత ఆయన భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా గవాస్కర్ స్పందిస్తూ.. పెర్త్‌లో అరంగేట్రం మ్యాచ్‌లో నితీశ్ పరిస్థితిని అర్థం చేసుకొని ఆడే క్రికెటర్ అని చెప్పేందుకు ఆధారాలు ఉన్నాయన్నారు. ప్రతి టెస్ట్ మ్యాచ్‌లో రోజురోజుకు రాణించాడని.. మెల్‌బోర్న్‌లో భారత జట్టు కష్టాల్లో ఉన్న సమయంలో సెంచరీ సాధించి జట్టులో తన స్థానాన్ని పటిష్టం చేసుకోవడంలో సక్సెస్ అయ్యాడని చెప్పారు. హార్దిక్ టెస్ట్ క్రికెట్‌కు దూరమైన నాటి నుంచి మీడియం పేస్‌లో బౌలింగ్, బ్యాటింగ్ చేయగల ఆల్‌రౌండర్ కోసం భారత్ వెతుకుతోందని.. నితీశ్ బౌలింగ్ ప్రస్తుతం పురోగమిస్తుందని పేర్కొన్నారు. కెరీర్ మొదట్లో హార్దిక్ కంటే నితీశ్ మెరుగ్గా కనిపించాడని చెప్పారు. ప్రస్తుతం ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీలో నితీశ్ ఇప్పటి వరకు 294 పరుగులు చేయడంతో పాటు మూడు వికెట్లు పడగొట్టాడు.

# మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌కు వెల్లువలా ప్రేక్షకులు!

**మెల్‌బోర్న్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కీలకమైన నాలుగో టెస్టుకు ఆతిథ్యమిచ్చిన మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ (ఎంసీజీ)కు ప్రేక్షకులు వెల్లువలా కదిలొచ్చారు. ఐదు రోజుల పాటు ఆసక్తికరంగా సాగిన ఈ మ్యాచ్‌కు 3,50,700 (ఐదో రోజు ఆట రెండో సెషన్ వరకు) మంది హాజరయ్యారని ఎంసీజీ తెలిపింది. మెల్‌బోర్న్‌లో 1937 యాషెస్ సందర్భంగా డాన్ బ్రాడ్‌మన్ ఆట చూసేందుకు 3,50,534 మంది ప్రేక్షకులు హాజరు కాగా తాజాగా ఆ రికార్డు కనుమరుగైంది.





# జనవరి నుంచి డీఏపీ ధర పెంపు..!!

## 50 కిలోల బస్తా ధర రూ.1,550కు చేరే అవకాశం

**న్యూఢిల్లీ:** దేశంలో యూరియా తర్వాత అత్యధికంగా వినియోగించే డైఅమ్మోనియం ఫాస్ఫేట్ (డీఏపీ) ధర జనవరి నుంచి పెరగొచ్చని తెలుస్తోంది. యాభై కిలోల బ్యాగ్‌పై కనీసంగా రూ.200 వరకు పెరిగే అవకాశముందని సమాచారం. డీఏపీ దిగుమతులకు కేంద్రం ఇప్పటి వరకు అందించిన ప్రత్యేక ప్రోత్సాహకాల గడువు డిసెంబర్‌తో ముగియనుంది. దీని పొడిగింపుపై కేంద్రం ఎలాంటి ప్రకటన చేయలేదు. అంతేకాదు, డాలర్‌తో రూపాయి మారకం విలువ మరింతగా పడిపోయింది. ఈ నేపథ్యంలో దిగుమతి వ్యయం పెరిగి ఆమేరకు డీఏపీ ధర పెరిగే అవకాశముందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. ఫాస్ఫేటిక్ ఎరువుల్లో 90 శాతం వరకు దిగుమతి చేసుకునేవే. దేశంలో ఏటా 100 లక్షల టన్నుల డీఏపీ వినియోగం అవుతుండగా, అందులో 60 లక్షల టన్నుల మేర దిగుమతి అవుతోంది. దేశీయ ఉత్పత్తికి ఉపయోగించే ముడి పదార్థాలైన రాక్ ఫాస్ఫేట్, ఫాస్ఫారిక్ యాసిడ్ కూడా దిగుమతి చేసుకునేవే. డీఏపీ ధరను రైతులకు అందుబాటులో ఉంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం దిగమతులపై టన్నుకు రూ.3,500 ప్రత్యేక ప్రోత్సాహకం అందిస్తోంది. ఈ గడువు డిసెంబర్‌తో 31తో ముగియనుంది. ఈ ప్రోత్సాహకాల కొనసాగింపుపై ఇంతవరకు కేంద్రం ఎలాంటి ప్రకటన చేయలేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం 50 కిలోల బ్యాగ్ ధర రూ.1,350 ఉండగా, అది 1215 శాతం వరకు పెరిగే అవకాశాలున్నాయని తెలుస్తోంది. అంటే సుమారు రూ.200 మేర పెరిగి రూ.1,550కి చేరే అవకాశముందని అంటున్నారు. అంతర్జాతీయంగా పెరుగుతున్న ధరలు, చైనా నుంచి తగ్గిన ముడి సరుకు సరఫరా, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఎర్ర సముద్రంలో రవాణా పరమైన సవాళ్లు సైతం ధరల పెరుగుదలకు కారణాలని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# తగ్గిన సొంతిండ్ల విక్రయాలు..

## యూనియన్ బడ్జెట్‌పైనే ఇక ఆశలు..!



కరోనా తర్వాత ప్రతి ఒక్కరూ సొంతింటి కోసం.. విశాలమైన ఇంటి కోసం తహతహలాడారు. కానీ, 2020 తర్వాత తొలిసారి ఇండ్ల విక్రయాలు పడిపోయాయి. ఇండ్ల ధరలు, రుణ ఖర్చులు పెరిగిపోవడం దీనికి కారణం అని చెబుతున్నారు. సానుకూల పరిస్థితులతో డిమాండ్ తిరిగి పుంజుకోవడానికి యూనియన్ బడ్జెట్‌లో ఏమైనా అవకాశాలు లభిస్తాయా? అని రియల్ ఎస్టేట్ నిపుణులు, సంస్థలు ఎదురు చూస్తున్నారు. కరోనా మహమ్మారి తర్వాత వరుసగా మూడేండ్లు దూసుకెళ్లిన ఇండ్ల విక్రయాల్లో 2024లో డీ గ్రోత్ (DeGrowth) నమోదు కావడం తొలిసారి. గతేడాదితో పోలిస్తే అధిక బేస్ ధరలు పలుకడంతో ఇండ్ల సరఫరా తగ్గిపోయింది.

భారత్ రెసిడెన్షియల్ మార్కెట్లో 2024లో మిశ్రమ ధోరణి నెలకొందని ప్రముఖ రియాల్టీ కన్సల్టెన్సీ సంస్థ 'అనరాక్' చైర్మన్ అనూజ్ పూరీ చెప్పారు. చౌక ఇండ్లకు గిరాకీ బలహీనంగా ఉంటే, లగ్జరీ ఇండ్ల ఆవిష్కరణలూ విక్రయాలు బలంగా ఉన్నాయన్నారు. భారత రెసిడెన్షియల్ రియల్ ఎస్టేట్ మార్కెట్ విలువ 300 బిలియన్ డాలర్లు ఉంటుంది. 2023తో పోలిస్తే 2024 ఇండ్ల విక్రయాలు రెసిడెన్షియల్ రియల్ ఎస్టేట్ మార్కెట్ నాలుగు శాతం పడిపోయిందని అనరాక్ తెలిపింది. 2020లో కరోనా మహమ్మారి వేళ ఇండ్ల విక్రయాలు 47 శాతం తగ్గాయి. తిరిగి 2021లో 71 శాతం, 2022లో 54, 2023లో 31 శాతం ఇండ్ల విక్రయాలు పుంజుకున్నాయి. కరోనా మహమ్మారి తర్వాత ఆల్ట్రా సంపన్నులు లగ్జరీ ఇండ్లు, విల్లాలు, పెంట్ హౌస్‌లను సొంతం చేసుకున్నారు.

సార్వత్రిక ఎన్నికలు, కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల వల్ల ఇండ్ల విక్రయాలు కొంత తగ్గిన మాట నిజమేనని అనరాక్ చైర్మన్ అనూజ్ పూరీ తెలిపారు. కానీ 2023లో కొత్త వెంచర్ల ప్రారంభం, ఇండ్ల విక్రయాలు జీవిత కాల గరిష్టానికి దూసుకెళితే, కొన్ని సెగ్మెంట్లలో 2024లో ఇండ్ల విక్రయాలు తగ్గుముఖం పట్టాయన్నారు. 2025లో ఇండ్ల మార్కెట్ స్థిరంగా కొనసాగుతుందని అనూజ్ పూరీ అంచనా వేశారు. గతేడాదితో పోలిస్తే 21 శాతం ఇండ్ల ధరలు పెరిగితే, ఈ ఏడాది యధాతథంగా కొనసాగుతాయని వ్యాఖ్యానించారు. అయితే, యూనియన్ బడ్జెట్ రూపురేఖలపైనే ఇది ఆధార పడుతుందన్నారు. అయితే, మధ్యతరగతి, స్వల్పాదాయ కుటుంబాల వారు సొంతింటి కల సాకారం చేసుకోవాలంటే ఇండ్ల రుణాలపై చెల్లిస్తున్న వడ్డీపై ఆదాయం పన్ను మినహాయింపు పెంచాలని రియల్ ఎస్టేట్ డెవలపర్లు సుదీర్ఘ కాలంగా డిమాండ్ చేస్తున్నారు. లగ్జరీ, అల్ట్రా లగ్జరీ ఇండ్ల విక్రయాలకు ద్రవ్య మద్దతు అవసరం లేదు. గురుగ్రామ్ లో సుమారు 400 యూనిట్లతో కూడిన 'దీ దాహ్లియాస్' అనే ఇండ్ల విలువ రూ.26 వేల కోట్లు. లగ్జరీ ఇండ్ల వెంచర్లు ప్రారంభించిన కొద్ది రోజుల్లోనే అమ్ముడై పోవడం 2024లో సర్వ సాధారణంగా మారింది.

'భారత్ రియల్ ఎస్టేట్ రంగంలో 2024 మరో మాన్యుమెంటల్ ఇయర్‌గా మిగిలిపోనున్నది. అద్దె ఇండ్లలో ఉండటం కంటే ప్రజలు సొంతిండ్లలో ఉండటానికే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు' క్రెడాయ్ నేషనల్ ప్రెసిడెంట్ బొమన్ ఇరానీ చెప్పారు. పలు విదేశీ కంపెనీలు ప్రత్యేకించి టెక్నాలజీ సంస్థలు భారత్ లో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు ఏర్పాటు చేయాలని తలపోస్తున్నాయి. భారత్ లో రియల్ ఎస్టేట్ ధరలు తక్కువగా ఉండటంతోపాటు వృత్తి నిపుణులు గణనీయంగా ఉండటమే దీనికి కారణంగా భావిస్తున్నారు. 'ప్రస్తుతం ప్రతిదీ ఖర్చు పెరిగిపోయిన తరుణంలో చౌక ఇండ్ల విధానం నిర్వచనం పున:నిర్వరించాల్సిన అవసరం ఉంది. ఆదాయం పన్ను చట్టంలోని 80సీ బెనిఫిట్లను విస్తరించాలి' అని నారెడ్కోనైట్ ఫ్రాంక్ నివేదిక తెలిపింది. 2022లో 500 బిలియన్ డాలర్లకు చేరుకున్న భారత రియల్ ఎస్టేట్ రంగం.. 2047 నాటికి 5.8 లక్షల కోట్ల డాలర్లకు చేరుతుందని ఈ నివేదిక సారాంశం. ఇదిలా ఉంటే, 2024లో రియల్ ఎస్టేట్ రంగంలోకి విదేశీ సంస్థాగత పెట్టుబడులు 51 శాతం పెరిగి దాదాపు 900 కోట్ల డాలర్లకు చేరాయని జేఎల్ఎల్ ఇండియా నివేదిక పేర్కొంది.

## నాలుగో త్రైమాసికంలోనూ పొదుపు పథకాలపై వడ్డీ రేట్లు సేమ్..!

పీపీఎఫ్, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ (ఎస్ఎస్సీ) సహా వివిధ చిన్న మొత్తాల పొదుపు పథకాలపై వరుసగా నాలుగో త్రైమాసికంలోనూ వడ్డీరేట్లు యధాతథంగా కొనసాగిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. 2025 జనవరి ఒకటో తేదీ నుంచి 2024-25 నాలుగో త్రైమాసికం కొనసాగుతుంది. 2025 మార్చి 31 వరకూ నాలుగో త్రైమాసికం ముగుస్తుంది. చిన్న మొత్తాల పొదుపు పథకాలపై అక్టోబర్ – డిసెంబర్ త్రైమాసికంలో నిర్ణయించిన వడ్డీరేట్లు కొనసాగుతాయని కేంద్ర ఆర్థిక శాఖ మంగళవారం ఓ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నోటిఫికేషన్ ప్రకారం సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్‌వై) పథకంపై 8.2 శాతం వడ్డీరేటు, మూడేండ్ల టర్మ్ డిపాజిట్ మీద 7.1 శాతం వడ్డీరేటు కొనసాగుతుంది. ఇక పాపులర్ పబ్లిక్ ప్రావిడెండ్ (పీపీఎఫ్)పై 7.1, పోస్టాఫీసులు నిర్వహించే చిన్న మొత్తాల పొదుపు పథకాలపై వడ్డీరేటు 4 శాతం కొనసాగుతుంది. 115 నెలలకు మెచ్యూర్ అయ్యే కిసాన్ వికాస్ పత్రాలపై వడ్డీరేటు 7.5 శాతంగా ఉంది. ఇక నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ (ఎన్ఎస్సీ)లో పొదుపుపై 7.7 శాతం వడ్డీ అమలులో ఉంటుంది. నెలవారీ ఇన్ కం స్కీం మీద 7.4 శాతం వడ్డీ అందిస్తుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నాలుగు త్రైమాసికాలుగా చిన్న మొత్తాల పొదుపు పథకాలపై వడ్డీరేట్లు యథాతథంగా కొనసాగుతున్నాయి.



# ఈవీ కార్లూ స్కూటర్లపై ఆఫర్ల వర్షం..

## రూ.3 లక్షల వరకూ గరిష్ట డిస్కౌంట్.. ఆన్‌లైన్‌లో కొంటే అదనం..!

ఫెస్టివ్ సీజన్‌లో డిమాండ్‌ను మించి ఉత్పత్తి చేయడంతో పేరుకుపోయిన ఈవీ కార్లు, స్కూటర్ల నిల్వలు.. కాంపొనెంట్స్ ఖర్చు తక్కువ, కార్పొరేట్ యావరేజ్ ఫ్యూయల్ ఎఫిషియెన్సీ (కేఫ్) నియంత్రణలు, తదితర కారణాల రీత్యా ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ)పై డిస్కౌంట్లు అందుబాటులోకి వచ్చాయి. ఫలితంగా ఎలక్ట్రిక్ కార్లూ, టూ వీలర్స్ ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. టాటా నెక్సాన్, మహీంద్రా ఎక్స్‌యూవీ400 ఈవీ కార్ల ధరలపై రూ.3 లక్షల వరకూ డిస్కౌంట్లు అందుబాటులో ఉన్నాయి. మోడల్స్‌ను బట్టి ఎలక్ట్రిక్ టూ వీలర్స్ మీద 1020 శాతం డిస్కౌంట్లు ప్రకటించాయి ఆయా సంస్థలు. ప్రత్యేకించి విడా వీ1 ప్రో, విడా వీ1 ప్లస్ ఈవీ స్కూటర్లపై హీరో మోటో కార్ప్ రూ.25,000, రూ.10,000 క్యాష్ డిస్కౌంట్లు ఆఫర్ చేసింది. ఇక ఫ్లిప్‌కార్ట్ వంటి ఈకామర్స్ వేదికల ద్వారా బుక్ చేసుకుంటే ఎలక్ట్రిక్ టూ వీలర్స్ మీద రూ.2,500 నుంచి రూ.5,000 వరకూ డిస్కౌంట్లు పొందొచ్చు. రిట్జాపై రూ.3,000రూ.6,700 మధ్య, ఏథెర్ 450 మీద రూ.5,000రూ.7,000 మధ్య ఏథేర్ తన స్కూటర్లపైనా డిస్కౌంట్లు ప్రకటించింది. వీటికి తోడు డీలర్ షిప్‌లు ట్రేడ్ బోనస్ రూ.3,000 - రూ.5,000 తోపాటు రూ.15 వేల వరకూ ఎక్స్ఛేంజ్ బోనస్ లు ఇస్తున్నాయి. ఫెస్టివల్ సీజన్, పోస్ట్ ఫెస్టివల్ సీజన్‌లో అవసరాన్ని మించి ఉత్పత్తి చేయడం వల్ల నిల్వలు పేరుకు పోయాయని ఇక్రా (కార్పొరేట్ రేటింగ్స్) కోగ్రూప్ హెడ్ అండ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ కుమార్ కృష్ణమూర్తి చెప్పారు.



# సినిమా వార్తలు MOVIE NEWS





# డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్...?

## ప్రభాస్ వీడియో సందేశం.. ప్రభుత్వానికి సహకరించాలని పిలుపు

హైదరాబాద్, మహా: సినిమా హీరో ప్రభాస్ కీలక సందేశం ఇచ్చారు. ఈ మేరకు ఆయన ఓ వీడియోను తాజాగా విడుదల చేశారు. 'లైఫ్ లో మనకు బోల్డన్నీ ఎంజాయ్ మెంట్స్ ఉన్నాయి. కావాల్సినంత ఎంటర్ టైన్ మెంట్ ఉంది. మనల్ని ప్రేమించేవారు మనుషులు.. మనకోసం బ్రతికే మనవాళ్లు మనకు ఉన్నప్పుడు ఈ డ్రగ్స్ అసరమా డార్లింగ్స్?. సే నో టు డ్రగ్స్. మాదక ద్రవ్య రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న తెలంగాణ ప్రభుత్వానికి సహకరించాలంటూ ప్రభాస్ పిలుపునిచ్చారు. ఎవరైనా డ్రగ్స్ కు బానిసలైతే సంబంధిత టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయండి. వారు పూర్తిగా కోలుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది' అంటూ ఆ వీడియో ప్రభాస్ పేర్కొన్నారు.



# హీరో విజయ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన నటుడు నాజర్..!

ప్రముఖ సినీ నటుడు నాజర్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఆయన రాణిస్తున్నారు. తెలుగు, తమిళంతో పాటు పలు భాషల్లో నటిస్తూ ఫుల్ బిజీగా ఉన్నారు. విలన్‌గా, తండ్రిగా తదితర విభిన్న పాత్రలు పోషించిన ఆయన.. ఎంతో గుర్తింపును సాధించారు. అయితే, ఆయన ఓసారి కుంగిపోయారు. ఇందుకు ప్రధాన కారణం కొడుకు జరిగిన ప్రమాదమే. కొద్దిరోజుల కిందట నాజర్ కొడుకుకు ప్రమాదంలో కోమాలోకి వెళ్లాడని.. తన కొడుకు కోలుకునేందుకు హీరో విజయ్ కారణమని ఆయన చెప్పారు. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నాజర్.. కీలక విషయాలు వెల్లడించారు. తన కొడుకుకు యాక్సిడెంట్ జరిగిందని.. 14 రోజుల పాటు కోమాలోనే ఉన్నాడని.. ఆ సమయంలో డాక్టర్లు ఏం చెబుతారోనని తాను చాలా ఆందోళనకు గురయ్యానన్నారు. ఆ సమయంలో తన పరిస్థితి ఏ తండ్రికి రాకూడదని కోరుకున్నానని.. ఆ రోజులు గుర్తుకు వస్తే తనకు ఇప్పటికీ భయంగానే ఉంటుందని చెప్పారు. తన కొడుకు కోలుకునేందుకు హీరో విజయ్ అనే కారణమని.. ఈ విషయాన్ని తాను బలంగా నమ్ముతానన్నారు. తన కొడుకు కోమాలో నుంచి వచ్చాడని తెలిసి సంతోషించామని.. అయితే, తమ గురించి అడుగుతాడనుకుంటే.. హీరో విజయ్ గురించి అడిగాడని చెప్పారు. విజయ్ అంటే అతనికి పిచ్చి అని.. ఆ విషయంలో తెలియగానే వైద్యులు విజయ్ సినిమాలు, పాటలు చూపిస్తూ వైద్యం చేశారని తెలిపాడు. అప్పటి నుంచి మెల్లగా కోలుకోవడం మొదలుపెట్టాడని పేర్కొన్నారు. ఈ విషయం హీరో విజయ్‌కి తెలిసిందని.. ఆ తర్వాత ఆయన నేరుగా ఆసుపత్రికి వచ్చి తన తనయుడిని పరామర్శించినట్లు గుర్తు చేసుకున్నారు. ఇది తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని.. ఆయన వల్లే తన కొడుకు కోలుకున్నాడని తాను నమ్ముతున్నానని.. ఆ తర్వాత హీరో విజయ్, తన కొడుకు మంచి స్నేహితులయ్యారని వివరించారు నాజర్.

# ఈ ఏడాది ఇదే బెస్ట్ మూవీ..



తమిళ అగ్ర కథానాయకుడు శివ కార్తికేయన్, నటి సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ అమరన్. ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా వచ్చిన ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించారు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. శివ కార్తికేయన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. తాజాగా ఈ చిత్రానికి బాలీవుడ్ స్టార్ నటి జాన్వీకపూర్ రివ్యూ ఇచ్చారు. ఈ ఏడాది 'అమరన్' బెస్ట్ మూవీ అని పేర్కొన్నారు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'అమరన్' చిత్రాన్ని చూడటం కాస్త ఆలస్యమైనట్లు చెప్పుకొచ్చారు. ఈ చిత్రంలోని ప్రతీ సన్నివేశం తన హృదయాన్ని కదిలించిందని.. ఒక మంచి సినిమాతో ఈ ఏడాదిని ముగించినట్లు జాన్వీ తన స్టోరీస్‌లో రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.






# 2025

## జనవరి నుండి సరికొత్తగా

Mahaaaaaaaaaaah




FOLLOW: @MAHAADAILY

# మహా పత్రిక

## దమ్మున్న వార్తల వేదిక

రంగు పూసుకున్న పత్రిక కాదు..

రాజీలేని పత్రిక


EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com